ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
తూర్పుగోదావరి
జిల్లా వార్తలు
గురువారం 8 మే 2025 | 5



రాజమహేంద్రవరం ఉష్ణోగ్రతలు
గరిష్ఠం : 34.0 (బుధవారం)
కనిష్ఠం : 26.0

జయహో..



» ఆపరేషన్ సిందూర్‌కు హర్షామోదాలు
» ఉమ్మడి జిల్లాలో పలుచోట్ల మాక్ డ్రిల్

తెల్లారేసరికి సంచలన వార్త.. ఆపరేషన్ సిందూర్. పహల్గాం ఉగ్రదాడితో వేదనతో ఉన్న ప్రజలకు ఉపశమనం కలిగించే సమాచారం. పాక్ ఉగ్ర చర్యలకు దెబ్బకుదెబ్బ తీసిన అద్భుతమైన సందర్భాన్ని ప్రతి ఒక్కరూ స్వాగతించారు. ఉగ్రవాద మూకలతోపాటు తెర వెనుక పాకిస్థాన్ కుట్రలకూ దీంతో చెక్ పెట్టినట్టు అయిందని పలువురు వ్యాఖ్యానించారు. అలాగే బుధవారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో అనేకచోట్ల మాక్ డ్రిల్ నిర్వహించారు. యుద్ధ పరిస్థితులొస్తే ఎలా రక్షణ పొందాలో కొన్నిచోట్ల ఈ మాక్ డ్రిల్ ద్వారా అవగాహన కూడా కల్పించారు. ప్రజలెంతో ఉద్వేగంతో ఆపరేషన్ సిందూర్‌ను స్వాగతిస్తే.. అసలు సైన్యంలో పనిచేసిన యోధుల స్పందన ఎలా ఉందో తెలుసుకోవడం మరింత ఆసక్తికరం.. వారి మాటల్లోనే విందామా మరి..!

మనతో పోల్చుకోడానికి పాక్ సరిపోదు..



ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, నేవీ.. ఏ దళం విషయంలో మనతో పోల్చుకోడానికి పాకిస్థాన్ సరిపోదు. మన వాయుసేనది ప్రపంచంలోనే 3వ స్థానం. 1971లో పాకిస్థాన్‌తో యుద్ధం సమయంలో నేను విధుల్లోనే ఉన్నాను. 1962, 1965లో మన వద్ద సరైన ఎయిర్‌క్రాఫ్ట్‌లు లేవు. కానీ 1971 వచ్చేసరికి సామర్థ్యం బాగా పెరిగింది. కాన్పూర్‌లోని నెం.7 వాయుసేన ఆస్పత్రిలో నా డ్యూటీ. రోజూ రైల్వే స్టేషనుకు వెళ్లి గాయాలతో ప్రత్యేక రైళ్లలో వచ్చే యుద్ధ వీరులను ఆస్పత్రికి తరలించడం నా విధి. ప్రతి రోజూ 20-40మంది వచ్చేవాళ్లు. డిఫెన్స్ యూనిఫాంలో కనబడితే జనం దేవుడిలా చూసేవారు. ఆస్పత్రికి పెద్దఎత్తున పండ్లు పంపించేవారు. ఎంత మొత్తంలో అంటే.. మా స్టోర్ అంతా వాటితో నిండిపోవడంతో ఎవరూ పండ్లు తీసుకురావద్దని నేనే పత్రికా ప్రకటన ఇచ్చాను. దక్షిణాదిన డిఫెన్స్ వాళ్లతో ఎటాచ్‌మెంట్ తక్కువగా ఉంటుంది. కానీ నార్త్‌లో ఎక్కువ.

- స్టీవెన్‌సన్ కొంకి, విశ్రాంత సీనియర్ ఎన్‌సీవో, భారత వాయుసేన

● స్టీవెన్‌సన్ 1970లో కాన్పూర్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో సర్వీసులో చేరారు. తర్వాత ఏడాదికే పాక్‌తో ప్రత్యక్ష యుద్ధం వచ్చింది. అప్పుడు స్టీవెన్‌ని కాన్పూర్ ఎయిర్ ఫోర్స్ ఆస్పత్రిలో విధులు అప్పగించారు. 1985లో స్వచ్ఛంద ఉద్యోగ విరమణ పొందారు. తర్వాత ప్రైవేటు సంస్థల్లో పనిచేసి.. ప్రస్తుతం న్యాయవాదిగా రాజమండ్రిలో ప్రాక్టీస్ చేస్తున్నారు.

'సిందూర్' మంచి నిర్ణయం



నేను భారత్-పాకిస్థాన్ బోర్డర్‌లో బీఎస్ఎఫ్ సిపాయిగా సుమారు 50 ఏళ్లకిపైగా పనిచేశా. 2021 డిసెంబర్లో రిటైర్డ్ అయ్యాను. అలాగే టెక్నికల్‌గా బాంబుల తయారీ వ్యవస్థలోనూ పనిచేశాను. అమృత్‌సర్‌ప్రాంతంలో పనిచేసిన అనుభవం ఉంది. యుద్ధం చేయాలని మాకు ఉండేది. అప్పట్లో మన దేశం శాంతిని కోరుకోవడంతో ఆ పరిస్థితి రాలేదు. యుద్ధం అంటే ఏ దేశానికైనా ఎంతో కొంత నష్టం జరుగుతుంది. అయితే ఇవాళ ప్రధాని నరేంద్ర మోదీ ఆపరేషన్ సిందూర్‌తో మంచి నిర్ణయం తీసుకున్నారు. ఇది ఎప్పుడో చేయాల్సిన పని. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇలాంటి తెగింపు ప్రదర్శించలేదు. ఈ యుద్ధంలో పాల్గొనాలని ఉంది. ప్రభుత్వం అవకాశం కల్పిస్తే మా సత్తా చూపుతాం. ఇది శాంపిల్ మాత్రమే. వాస్తవానికి ఈనెల 10, 11 తేదీల్లో యుద్ధం జరుగుతుందనుకున్నాం. అయితే ముందస్తుగా పాక్ సైన్యం కదలికలు గుర్తించి ఆపరేషన్ సిందూర్ ప్రారంభించారు. ప్రస్తుతం పీవోకేలో వంద కిలోమీటర్ల మేర సైన్యం వెళ్లింది. కశ్మీర్ వంటి ప్రాంతంలో యుద్ధం చేసేందుకు భారత్ సైన్యానికి కొంచెం ఇబ్బందే. అయితే యుద్ధం ప్రకటిస్తే ఒకటిన్నర రోజులోనే పాకిస్థాన్ ఉగ్రవాద సైన్యాన్ని తుదముట్టించవచ్చు."

- మాధవరపు వీర వెంకట సత్యనారాయణమూర్తి, గొల్లపాలెం, కాజులూరు మండలం

పాక్‌కి అంత లేదు..



భారత్‌తో యుద్ధానికి దిగేంత ఆయుధ సంపత్తి, ఆర్థిక స్థితి పాకిస్థాన్ వద్ద లేవు. మనపై అక్కసుతో చైనా అటువైపు నిలబడుతోంది. కార్గిల్‌తో కలిపి ఇప్పటికి పాకిస్థాన్‌తో నాలుగుసార్లు ప్రత్యక్ష యుద్ధం జరిగింది. మనదే విజయం. తూర్పు పాకిస్థాన్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో విముక్తికోసం వారి తరఫున 1971లో జరిగిన యుద్ధంలో విజయం సాధించాం. తర్వాత తూర్పు పాకిస్థాన్ బంగ్లాదేశ్‌గా అవతరించింది. దీంతో మనకు కాశ్మీర్ లేకుండా చేయాలని దుశ్చర్యలకు పాల్పడుతూనే ఉన్నారు. కానీ ఇప్పుడు జరిగింది క్షమించరాని తప్పు. పహల్గామ్ ఘటన తర్వాత బుధవారం తెల్లవారుజామున మన దేశం చేసిన ప్రెసిషన్ ఎయిర్ స్ట్రైక్స్ నిజంగా అద్భుతం. 8 ఫిగర్ గ్రిడ్ రిఫరెన్స్‌తో గైడెడ్ మిస్సైల్స్ ఉపయోగించి టార్గెట్‌ని కొట్టగలిగాం. యుద్ధం వచ్చినా ఏడాదిపాటు ఇండియన్ డిఫెన్స్ ఫోర్సెస్‌కి రేషన్ కొరత ఉండదు. కానీ పాక్ ఆ పరిస్థితుల్లో లేదు. జమ్ము నుంచి పూంచ్ వరకూ 750 కిలోమీటర్ల ఎల్‌వోసీ ఉంది. తర్వాత పూంచ్ నుంచి అంతర్జాతీయ సరిహద్దు గుజరాత్ వరకూ ఉంది. ఇంతమేర యుద్ధ సంపత్తిని మోహరించడం పాక్ తరం కాదు. అసలు పాక్ నుంచి ఒక యుద్ధ విమానం మన వైపుగా టేకాఫ్ అయినా, మిస్సైల్ వస్తున్నా వెంటనే మన రాడార్‌లు కనిపెట్టేస్తాయి. ఆటోమేటిక్‌గా ఇంటర్ సెప్టార్లు వెళ్లి ధ్వంసం చేసేస్తాయి. వాళ్ల క్షిపణుల వేగం కేవలం గంటకు 650 కిలోమీటర్లు, మన దగ్గర ఉన్న బ్రహ్మోస్ వేగం గంటకు 3,450 కిలోమీటర్లు. మన దగ్గర ఉన్న భూతల రాడార్ల పరిధిలోకి కరాచి, రావల్పిండి కూడా వచ్చేస్తాయి. మన క్వాద్రాత్ క్షిపణులు 25 కిలోమీటర్లు, ఆకాశ్ 40కిలోమీటర్ల ఎత్తులో ఉన్న వాటిని కూడా ధ్వంసం చేయగలవు. మన గైడెడ్ మిసైళ్లు వెంటాడి మరీ అంతమొందిస్తాయి. పాక్ అణుబాంబులంటూ భయపెట్టాలని చూస్తోంది. వారి వద్ద అణుబాంబు ఉన్నా దానిని ప్రయోగించే వ్యవస్థ బలహీనంగా ఉంది. అణుబాంబు మన వైపుగా పైకి లేచిందంటే మన ఇంటర్‌సెప్టార్లు వెళ్లి వాళ్ల భూభాగంలోనే కూల్చే అవకాశం ఉంది. పాక్ ప్రభుత్వం ఇప్పుడు వాళ్ల భూభాగం నుంచే యుద్ధ విమానాల ద్వారా మన భూభాగంలోకి క్షిపణులు పంపవచ్చు. వాటిని మన ఇంటర్‌సెప్టార్లు పసిగట్టి క్షణాల్లో కూల్చేస్తాయి. భూతలం నుంచి మన వైపు మోర్టార్ గన్స్‌తో దాడి చేయవచ్చు. వాటిని ఎదుర్కొనే సామర్థ్యం మన వద్ద ఉంది.

- బొమ్మన సత్యనారాయణ, విశ్రాంత లెఫ్టినెంట్ కల్నల్

● సత్యనారాయణ 1988లో ఆర్మీలో చేరి 2021లో అసోంలో లెఫ్టినెంట్ కల్నల్ హోదాలో ఉద్యోగ విరమణ పొందారు. భూతలం నుంచి విమానాలపైకి ప్రయోగించే ఆయుధాల విభాగంలో ఆర్మీ ఎయిర్ డిఫెన్స్‌లో సుదీర్ఘ అనుభవం ఉంది. పాక్ బోర్డర్‌కి దగ్గరగా రాజస్థాన్‌లోని జైసల్మేర్, బార్మేర్, రాయ్‌ఘడ్ వంటి చోట్ల విధులు నిర్వర్తించారు. రాజమండ్రిలో నివాసం.

- ఆంధ్రజ్యోతి/ రాజమహేంద్రవరం, కాకినాడ

సిట్ రైట్!



స్టెల్లా నౌకలో పట్టుబడ్డ రేషన్ బియ్యం (ఫైల్)

» రేషన్ బియ్యం స్మగ్లింగ్‌పై మళ్లీ కొత్త సిట్
» ఐపీఎస్ అధికారి ఆకే రవికృష్ణ నేతృత్వంలో కొత్త బృందం
» ఎట్టకేలకు ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వం
» పాత సిట్ నియమించి ఐదు నెలలు దాటినా అతీగతీలేని దర్యాప్తు
» రేషన్ మాఫియా అంతుతేల్చడంలో తీవ్ర జాప్యంతో విమర్శలు
» ఎట్టకేలకు సిట్‌ను పునర్వ్యవస్థీకరించడంతో అక్రమార్కుల్లో వణుకు
» గతేడాది నవంబరులో స్టెల్లా షిప్‌లో పట్టుబడ్డ రేషన్ బియ్యం

కాకినాడ కేంద్రంగా కొనసాగిన వందల కోట్ల రేషన్ బియ్యం మాఫియాకు మళ్లీ ముచ్చెమటలు మొదలయ్యాయి. అక్రమార్కుల అంతు తేల్చేందుకు ప్రభుత్వం నియమించిన సిట్ ఇంతకాలం అసలే మాత్రం దర్యాప్తు మొదలుపెట్టకపోవడంతో వీరంతా ఊపిరి పీల్చుకున్నారు. మళ్లీ ఇప్పుడు సిట్‌ను పునర్వ్యవస్థీకరించి కొత్త అధిపతిని నియమించడంతో వీరిలో వణుకు మొదలైంది.

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

పేదలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అక్రమార్కులు ఐదేళ్లలో భారీగా విదేశాలకు తరలించేశారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా రహస్య నెట్‌వర్క్ ఏర్పాటుచేసి రేషన్ బియ్యం పేదలకు ఇలా అందగానే.. అలా కిలోకు రూ.10 చెల్లించి లక్షల టన్నులు కాకినాడకు తరలించడమే పనిగా పెట్టుకున్నారు. ప్రధానంగా వైసీపీ అధికారంలో ఉన్న అయిదేళ్లలో కాకినాడ సిటీ వైసీపీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి కుటుంబం, ఆయన అనుచరులు బియ్యాన్ని కనివినీ ఎరుగని రీతిలో బొక్కేశారు. ప్రభుత్వం వందల కోట్లు సబ్సిడీ చెల్లించి పేదలకు ఇచ్చే బియ్యాన్ని సదరు నేత, ఆయన మనుషులు కారుచౌకగా కొట్టేసి దాన్ని సార్టెక్స్ యంత్రాల్లో పాలిష్‌చేసి ఆకర్షణీయ ప్యాకింగ్‌ల్లో ఉంచి నౌకల ద్వారా ఆఫ్రికా దేశాలకు అమ్మేసుకుని వేలకోట్లు గడించారు. చెప్పాలంటే వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2019-2020లో కాకినాడ యాంకరేజ్ పోర్టు నుంచి 19 లక్షల మెట్రిక్ టన్నులు, 2020-21లో 27లక్షల మెట్రిక్ టన్నులు, 2021-22లో 29లక్షల మెట్రిక్ టన్నులు, 2022-23లో 38లక్షల మెట్రిక్ టన్నులు, 2023-24లో 24లక్షల మెట్రిక్ టన్నులు తరలిపోయింది. ఇందులో రేషన్ బియ్యం సగానికిపైనే. అటు వైసీపీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి, ఆయన ప్రధాన అనుచరుడు వినోద్‌అగర్వాల్‌కు చెందిన రెండు కంపెనీలు వైసీపీ ఐదేళ్లపాలనలో రూ.4,995 కోట్ల విలువైన 13.41లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం విదేశాలకు విక్రయించాయి. అయితే గతేడాది నవంబరు ఆఖరులో కాకినాడ నుంచి పశ్చిమ ఆఫ్రికా దేశానికి స్టెల్లా నౌకలో రహస్యంగా ఎగుమతికి సిద్ధం చేసిన రేషన్ బియ్యం పట్టుబడ్డంతో స్మగ్లింగ్ వ్యవహారం అధికారికంగా బయటకు వచ్చింది. దీనిపై డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సైతం కాకినాడకు వచ్చి స్వయంగా షిప్ వద్దకు వెళ్లారు. ఆ తర్వాత రేషన్ అనవాళ్ల కోసం వెదికితే కాకినాడ, చుట్టుపక్క ప్రాంతాల్లో అనేక గోదాముల్లో ఎగుమతికి సిద్ధంగా ఉన్న రేషన్ బియ్యం పట్టుబడింది. ఈక్రమంలో రేషన్ బియ్యం స్మగ్లింగ్‌పై రాష్ట్రప్రభుత్వం గతేడాది డిసెంబరులో ఉక్కుపాదం మోపింది. అక్రమార్కులను శిక్షించే విధంగా ప్రత్యేకంగా సిట్‌ను నియమించింది. రేషన్ బియ్యం కాకినాడకు నలుమూలల నుంచి ఎలా చేరుకుంటోంది? ఎవరు తరలిస్తున్నారు? ఎక్కడి నుంచి తరలిస్తున్నారు? అక్కడి నుంచి ఏయే గోదాముల నుంచి మిల్లులకు వెళ్లి పాలిష్ చేసుకుని ఏయే కంపెనీల ద్వారా నౌకల్లో విదేశాలకు తరలిపోనున్నాయనేదానిపై ఈ సిట్ బృందం దర్యాప్తు చేపడుతుందని పేర్కొంది. అలాగే దర్యాప్తులో భాగంగా నిందితులను తక్షణం అరెస్ట్ చేసే అధికారం సైతం కల్పిస్తూ ఆదేశాలు జారీచేసింది. అలాగే కాకినాడ, చుట్టుపక్కల మొత్తం అయిదు పోలీసుస్టేషన్ల పరిధిలో గతేడాది జూన్, జూలై నెలల్లో 13 రేషన్ బియ్యం స్మగ్లింగ్ కేసులు నమోదయ్యాయి. వీటన్నింటిపైనా కూలంకుషంగా దర్యాప్తు చేయాలని ఆదేశాల్లో ప్రభుత్వం పేర్కొంది. అయితే సిట్ బృందాన్ని నియమించిన నేపథ్యంలో అయిదు పోలీసుస్టేషన్ల పరిధిలోని 13 కేసులపై జిల్లా పోలీసులు సైతం లోతుగా విచారణ చేశారు. సిట్ దర్యాప్తునకు వస్తే తక్షణ నివేదిక ఇచ్చేలా వివరాలు సిద్ధం చేశారు. ప్రధానంగా కాకినాడ రూరల్ పోలీసుస్టేషన్ పరిధిలో జూలై 11న రూ.26 కోట్లు, జూన్ 28న కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప స్టేషన్ పరిధిలో రూ.13.96 కోట్ల విలువైన రేషన్ బియ్యం పట్టుబడింది. ఇది లవన్ కంపెనీదిగా గుర్తించారు. కొటారి అమిత్ కుమార్ అనే వ్యాపారిని నిందితుడిగా తేల్చారు. అయితే ఇదే లవన్ కంపెనీ పశ్చిమ ఆఫ్రికాకు బియ్యం ఎగుమతి చేస్తుండగా బార్జిలో 1,060 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యంతో పట్టుబడింది. అదేరోజు కరప స్టేషన్ పరిధిలో రూ.15.31కోట్ల బియ్యం పట్టుబడింది. ఇది ద్వారంపూడి ప్రధాన అనుచరుడైన వినోద్ అగర్వాల్‌కు చెందిన సరళ ఫుడ్స్ కంపెనీ. ఇలా సిట్ దర్యాప్తు చేయనున్న ఈ 13 కేసులకు సంబంధించి మొత్తం రూ.84.87 కోట్ల విలువైన 22,947మెట్రిక్ టన్నుల బియ్యం పట్టుబడినట్టు పోలీసులు గుర్తించారు. ఇందులో ద్వారంపూడి అనుచరులే అధికంగా ఉండడంతో సదరు నేత ఏ స్థాయిలో రేషన్ మాఫియాను నడిపించారో అర్థం చేసుకోవచ్చు. అయితే క్షేత్రస్థాయిలో పక్కా ఆధారాలు భారీగా ఉండడంతో ఆయా కంపెనీలకు పోలీసులు నోటీసులు కూడా పంపించారు. అయితే సిట్ దర్యాప్తు ప్రారంభించడమే తరువాయి అనుకున్న తరుణంలో దాని అధిపతి వినీత్‌బ్రిజిలాల్ కాడెత్తేశారు. సిట్ చీఫ్ హోదాలో కనీసం ఒక్కసారి కూడా దీనిపై సమీక్ష చేయలేదు. దీంతో దర్యాప్తు నీరుగారిపోయింది. సదరు అధికారి ఉన్నట్టుండి ఈ బాధ్యతల నుంచి తప్పుకుని కేంద్ర సర్వీసులకు డిప్యూటేషన్‌పై వెళ్లిపోయారు. ఇలా ఐదునెలలపాటు విచారణ పక్కకుపోవడంతో రేషన్ స్మగ్లింగ్‌పై విచారణ ఉత్తుత్తే అనే విమర్శలు వ్యక్తమయ్యాయి.

మళ్లీ ఇంతకాలానికి కొరడా...

వాస్తవానికి తొలుత సిట్‌ను నియమించిన తర్వాత అందులో ఉన్న కొందరు సభ్యులు గత వైసీపీ ప్రభుత్వానికి అడ్డంగా కొమ్ముకాసినవారనే విమర్శలు వచ్చాయి. దీంతో వీరిని మార్చి ప్రభుత్వం డిసెంబరు 27న మరో కొత్త సిట్‌ను నియమించింది. అందులో కొందరు పోలీసులను తప్పించి కాకినాడ జిల్లా బీసీ కార్పొరేషన్ అధికారి శ్రీనివాస్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పౌరసరఫరాల సంస్థ డీఎం బాలసరస్వతిని నియమించారు. ఇక సిట్ దర్యాప్తు స్పీడ్ అందుకుంటుందని భావిస్తున్న తరుణంలో బ్రిజిలాల్ ధోరణితో అంతా మొదటికి వచ్చింది. ఇప్పుడు మళ్లీ రాష్ట్ర ప్రభుత్వం పాత సిట్‌ను పునర్వ్యవస్థీకరించింది. కొత్త బాస్‌గా ఐపీఎస్ అధికారి ఆకే రవికృష్ణను నియమిస్తూ ఆదేశాలిచ్చింది. సిట్ సభ్యులుగా సీఐడీ ఎస్పీ అయిన ఐపీఎస్ అధికారి బి.ఉమామహేశ్వర్, కాకినాడ బీసీ వెల్ఫేర్ ఈడీ ఏ.శ్రీనివాసరావు, కర్నూలు ఐసీడీఎస్ ఆర్జేడీ పి.రోహిణి, విజయనగరం డీఎస్‌వో కె.మధుసూదనరావు, కోనసీమ జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ ఎం.బాలసరస్వతిని నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఆదేశాలిచ్చింది.



సభలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి, హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు

సుందర నగరంగా రాజమహేంద్రి

పక్కా ప్రణాళికతో ముందుకు : కలెక్టర్ ప్రశాంతి
రిఫర్ ఫ్రంట్ అభివృద్ధి ఓ మైలురాయి : సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి
రూ.8 కోట్లతో రివర్‌ఫ్రంట్ అప్పర్ ప్రామినెడ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన
హాజరైన ఎమ్మెల్యే బత్తుల, ఎమ్మెల్సీ సోము

6

ఆపరేషన్ సిందూర్‌తో అప్రమత్తం... బోధనాసపత్రిలో నో లీవ్స్

రాజమహేంద్రవరం అర్బన్, మే 7(ఆంధ్రజ్యోతి): పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై ఆపరేషన్ సిందూర్ పేరుతో చేపట్టిన వైమానిక దాడుల నేపథ్యంలో వైద్య, ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. హెచ్‌ఎంఅండ్‌ఎఫ్‌డబ్ల్యు ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాలతో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ నుంచి కీలక ఆదేశాలు అందాయి. ఈమేరకు రాజమహేంద్రవరం ప్రభుత్వ బోధనాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీ సూర్యప్రభ అడ్వాన్స్ ప్రిపరేటరీ యాక్షన్‌ప్లాన్ పేరుతో అందరు హెచ్‌వోడీలు, ఫ్యాకల్టీ డాక్టర్లకు బుధవారం సాయంత్రం ఒక అర్జంట్ సర్క్యులర్ జారీ చేశారు. ప్రభుత్వ బోధనాసుపత్రిలో వైద్యసిబ్బంది అంతా పూర్తి హాజరుతో అన్ని వైద్యసేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులతో సహా హెల్త్ స్టాఫ్ ఎవ్వరికీ సెలవులు ఇవ్వడం కుదరదని సూపరింటెండెంట్ స్పష్టం చేశారు.

రానున్న వారం రోజులు వర్షాలు... అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

రాజమహేంద్రవరం, మే7(ఆంధ్రజ్యోతి): రానున్న వారం రోజులపాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పి.ప్రశాంతి పేర్కొన్నారు. ఈ మేరకు క్షేత్ర స్థాయి అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

జంతువుల పట్ల క్రూరత్వ నివారణ సమావేశం

రాజమహేంద్రవరం, మే7(ఆంధ్రజ్యోతి): జంతువుల పట్ల క్రూరత్వ నివారణ సంఘం సమావేశం బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారి టి.సీతారామమూర్తి మాట్లాడుతూ కనుమూరులో ఐదు ఎకరాల భూమిలో మెగా గోకుల నిర్మాణానికి రూ.25 లక్షలతో ప్రతిపాదనలు పంపించామన్నారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ద్వారా గోకుల నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరయ్యాయన్నారు. పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి టి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

యుద్ధ పరిస్థితులపై అవగాహన పెంచాలి

ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు సీఎం ఆదేశాలు



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ప్రశాంతి

రాజమహేంద్రవరం సిటీ, మే7(ఆంధ్రజ్యోతి): యుద్ధ పరిస్థితుల సమయంలో తీవ్రత తగ్గించడం, నిర్వహణ విషయంలో ప్రజల్లో అవగాహన చైతన్యం కలిగించే కార్యక్రమాలు చేపట్టడంపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రశాంతి అన్నారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో సీఎం చంద్రబాబు నిర్వహించిన వీడియాకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ప్రశాంతి పాల్గొన్నారు. అనంతరం సమన్వయ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యుద్ధహెచ్చరికల నేపథ్యంలో పౌర రక్షణకు, మౌలిక సదుపాయాలను కల్పించే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. యుద్ధ పరిస్థితుల్లో సురక్షితంగా బయటపడడం కోసం షెల్టర్లు, బంకర్లలో తలదాచుకోవడం, దాడులు లేదా అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు ఆశ్రయం పొందేందుకు సురక్షితమైన ప్రదేశాలను అనుసరించేలా ప్రభుత్వ సూచనలు పాటించాలన్నారు. అధికారులు ఈ క్రమంలో అత్యవసర సేవలు స్పందించడానికి సిద్ధంగా ఉన్నామని నిర్ధారించుకోవడం ముఖ్యమన్నారు. సమాచార వ్యవస్థలో అలారింగ్ హెచ్చరికలు, నవీకరణలు, సూచనల కోసం నమ్మకమైన కమ్యూనికేషన్ వ్యవస్థలను ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. వివిధ కంపెనీలు, పరిశ్రమలు వంటి ప్రాంతాల్లో ఉన్న అలారింగ్, ఫైర్ అలారింగ్, ఇతర వ్యవస్థలు ప్రజలను స్వచ్ఛందంగా భద్రతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించేలా చూడాలని కోరారు. ఆ క్రమంలో ప్రజా అవగాహన, ప్రజా హెచ్చరికలు, భద్రతాకోసం చేపట్టవలసిన వాటిపై పౌరులకు తెలియజేయడం ముఖ్యమన్నారు. మౌలిక సదుపాయాల రక్షణ చర్యల్లో విద్యుత్ ప్లాంట్లు, ఆసుపత్రులు, ఆహారం నీటిశుద్ధి సౌకర్యాలు వంటి కీలకమైన మౌలిక సదుపాయాల రక్షణ చర్యలు తీసుకోవడం ఈ చర్యలను అమలు చేయడానికి, సంభావ్య దాడుల ప్రభావాన్ని తగ్గించడానికి పౌర రక్షణ సంస్థలు తరచుగా ప్రభుత్వం సంస్థలు, అత్యవసర సేవలు, సైన్యంతో కలిసి ప్రజలు పనిచేయాలని స్పష్టం చేశారు. పౌరసమాజాన్ని అప్రమత్తం చేయడంలో పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉండాలని సీఎం ఆదేశించడం జరిగిందన్నారు. ఫైర్, వైద్యఆరోగ్యం, ఎన్ఎస్ఎస్, రెడ్‌క్రాస్, ఎస్‌డీఆర్ఎఫ్, విద్యుత్‌అధికారులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
వాక్ ఇన్ ఇంటర్వ్యూ
ఆంధ్రజ్యోతి దినపత్రిక
ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా డెస్క్‌లో పనిచేయడానికి
అనుభవం కలిగిన డెస్క్ జర్నలిస్టులు కావాలి
● డిగ్రీ పాసై ఉండాలి. వయస్సు 50 సంవత్సరాలలోపు ఉండాలి.
● తెలుగు భాషపై, వర్తమాన వ్యవహారాలపై మంచి పట్టు ఉండాలి.
● ఇంగ్లీషు అర్థం చేసుకోగలిగి ఉండాలి.
● ఏదైనా ప్రముఖ పత్రిక జిల్లా డెస్క్‌లో కనీసం ఏడేళ్లు పనిచేసిన అనుభవం ఉండాలి.
● క్వార్క్ ఎక్స్‌ప్రెస్‌లో పేజీ లేఅవుట్ చేయగలిగి ఉండడం అదనపు అర్హత.
● అనుభవం, అర్హతల ప్రాతిపదికన వేతనం ఉంటుంది.
మీ ఫొటో, పూర్తి బయోడేటా, గతానుభవం తాలూకు వివరాలతో హాజరుకండి
వాక్ ఇన్ ఇంటర్వ్యూ తేదీ: 09.05.2025
సమయం: ఉదయం 10.30 గంటలకు
వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్: 9985411 242
చిరునామా:
ప్లాట్ నెం. 208/5ఎ,
దివాన్‌చెరువు టు వెలుగుబంద రోడ్, పాలచర్ల(వి),
రాజానగరం మండలం, రాజమహేంద్రవరం-533 102

నేటి నుండి డా॥ ప్రశాంత్ నేదునూరి DM critical care
సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ప్రారంభం
Hearty Welcome
SURAKSHA EMERGENCY HOSPITAL
Where Urgency Meets Expertise
సురక్ష ఎమర్జెన్సీ హాస్పిటల్



46-18-24, Danavaipeta,
Rajamahendravaram-3
Ph 0883 2445505
అన్ని రకముల ఎమర్జెన్సీ కేసులు
24 గం॥ చూడబడును.



Dr. Prasant Nedunuri
MBBS, M.D., D.M Critical Care Medicine
Consultant Intensivist



సత్యదేవుడు పెండ్లి కొడుకైన వేళ ప్రకృతి పులకించింది. రత్నగిరి పరిమళ సుగంధంతో శోభిల్లింది. సత్యదేవుడి సాప్తాహ్నిక దివ్య కల్యాణ మహోత్సవాల్లో తొలి రోజైన బుధవారం సత్యదేవుడు, దేవేరి అనంత లక్ష్మీ అమ్మవారిని పెండ్లి కొడుకు, పెండ్లి కుమార్తె చేసే కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది.

- ఘనంగా ప్రారంభమైన సత్యదేవుని దివ్య కల్యాణోత్సవాలు
- వెండి ఆంజనేయ వాహనంపై క్షేత్ర పాలకులకు గ్రామోత్సవం
- హాస్యోక్తులతో సాగిన ఎదుర్కోలు ఉత్సవం

సత్యదేవుడు పెండ్లి కొడుకాయెనే

అన్నవరం, మే 7 (ఆంధ్రజ్యోతి): పిలిస్తే పలికే దైవంగా పూజలందుకుంటున్న అన్నవరం సత్యదేవుడి శ్రీవిశ్వావసు నామ సంవత్సర దివ్య కల్యాణ మహోత్సవాలు బుధవారం సాయంత్రం 4.30 గంటలకు అనివేటి మండపంలో విఘ్నేశ్వర పూజతో ప్రారంభమయ్యాయి. తొలుత వివిధ సుగంధభరిత పుష్పమాలికలతో సర్వాంగసుందరంగా అలంకరించిన ప్రత్యేక వేదికపై నవ వధూవరులైన సత్యదేవుడు, అనంతలక్ష్మి అమ్మవార్లను, మరో వేదికపై పెండ్లి పెద్దలైన సీతారాములను ఆశీనులు గావించి ప్రధానార్చకులు కోట సుబ్రహ్మణ్యం, ఇంద్రగంటి నరసింహమూర్తి ఆధ్వర్యంలో గణపతి పూజ, పుణ్యాహవచనం అనంతరం ఉల్లూకల గౌరీ పూజ జరిపారు. చతుర్వేదపండితులు మహదాశీర్వచనం అందించిన తర్వాత ముత్తైదువులు పసుపు దంచారు. స్వామి, అమ్మవార్లకు దివ్యాభరణాలు ధరింపచేసి నుదుట తిలకం, బుగ్గన చుక్కతో అలంకరించారు. కార్యక్రమంలో ఈవో వీర్ల సుబ్బారావు, చైర్మన్ రోహిత్ పాల్గొన్నారు. వైదిక కార్యక్రమాలను చామర్తి కన్నబాబు, పాలంకి చినపట్టాభి తదితరులు నిర్వహించారు. చతుర్వేద పండితుల వేద స్వస్తితో తొలి రోజు తంతు ముగిసింది.



ఉల్లూకల గౌరీ పూజ



బుధవారం రాత్రి గ్రామోత్సవంలో వెండి ఆంజనేయ వాహనంపై సీతారాములను ఊరేగించారు. ఆదివారం జరిగే స్వామివారి కల్యాణానికి గ్రామస్తులను సీతారాములు ఆహ్వానించేందుకు ప్రతీకగా దీనిని నిర్వంచారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి.



పుసుపు దంచుతున్న ముత్తయిదువులు

బుధవారం రాత్రి ఏడు గంటలకు రాజరామరాయ కళామందిరంలో నిర్వహించిన ఎదుర్కోలు ఉత్సవం ఆద్యంతం హాస్యోక్తులతో సాగింది. స్వామివారి తరఫున చైర్మన్ ఐవీ రోహిత్, కొందరు పండితులు అమ్మవారి తరపున ఈవో వీర్ల సుబ్బారావు మరికొందరు పండితులు... స్వామి, అమ్మవార్ల కీర్తిప్రతిష్ఠలు, గుణగణాలు, వంశకీర్తిలను చలోక్తలతో వివరించారు. అనంతరం ఒకరినొకరు లగ్నపత్రికలు మార్చుకుంటూ కల్యాణ శుభ ఘడియలను పండితుల సమక్షంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.



ఎదుర్కోలు ఉత్సవం నిర్వహిస్తున్న అర్చకస్వాములు

నేటి రాత్రి కల్యాణం

సత్యదేవుడి వార్షిక దివ్య కల్యాణాన్ని గురువారం రాత్రి 9 గంటలకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. సుమారు 40 అడుగుల వెడల్పుతో వివిధ పుష్పమాలికలు, విద్యుద్దీపాలతో కల్యాణ వేదికను శోభాయమానంగా తీర్చిదిద్దారు. సుమారు 25వేల మంది భక్తులు విచ్చేస్తారన్న అంచనాతో అధికారులు ఏర్పాట్లు చేశారు.

ఆర్ఎంసీ ప్రిన్సిపాల్‌గా డాక్టర్ విష్ణువర్ధన్ బాధ్యతల స్వీకారం



బాధ్యతలు చేపడుతున్న డాక్టర్ విష్ణువర్ధన్

జీజీహెచ్ (కాకినాడ), మే 7 (ఆంధ్రజ్యోతి): కాకినాడ రంగరాయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ ఎ.విష్ణువర్ధన్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన తన లక్ష్యాలను మీడియాకు వివరించారు. విద్యార్థులు, అధ్యాపకుల మధ్య సహృద్భావ వాతావరణాన్ని పెంపొందిస్తానన్నారు. క్రీడలు, యోగా ప్రాధాన్యతను విద్యతో పాటు తెలియజేస్తానన్నారు. ఆర్ఎంసీ ప్రాంగణంలో డ్రైనేజీ సిస్టమ్‌ను మెరుగుపరుస్తానని, కొత్తగా పరిపాలనా విభాగం నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. యూజీ, పీజీ బాయ్స్, గర్ల్స్ హాస్టళ్ల నిర్మాణం పూర్తయ్యేలా చూస్తానన్నారు. యాంటీ ర్యాగింగ్ చర్యలను కఠినతరం చేయడంతో పాటు ప్రతిభ కనబర్చిన పేద విద్యార్థులకు నాణ్యమైన వసతి సమకూర్చడానికి కృషి చేస్తానన్నారు. ప్రస్తుతం పెండింగులో ఉన్న పనులను పూర్తి చేయడం, అడిషనల్ ఎగ్జామినేషన్ హాల్స్‌కు ఎయిర్ కండిషన్స్ ఏర్పాటు చేయడం, నర్సింగ్ హాస్టల్స్ నిర్మాణం, విద్యార్థుల అటెండెన్స్‌ను ఇంప్రూవ్ చేయడం, పరీక్షలను పారదర్శకంగా నిర్వహించడం చేస్తానన్నారు. ఆడిటోరియం పనులను పూర్తి చేయించడంతో పాటు ఆర్ఎంసీ ప్రాంగణంలో పచ్చదనం పెంపొందించేలా గార్డెనింగ్‌ను అభివృద్ధి చేస్తానన్నారు. కాలేజీ క్యాంటీన్‌ను అభివృద్ధి చేసి అందులో మోడ్రన్ కిచెన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చేలా చర్యలు చేపడతానని డాక్టర్ విష్ణువర్ధన్ చెప్పారు.



సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ విజయశేఖర్

ప్రాణాపాయ తీవ్రత తగ్గించడంలో
అంబులెన్స్ సిబ్బంది పాత్ర కీలకం

ట్రామాటిక్ బ్రెయిన్ ఇంజూరీ (టీబీఐ)పై అవగాహన సదస్సులో డాక్టర్ విజయశేఖర్

జీజీహెచ్ (కాకినాడ), మే 7 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జీజీహెచ్, న్యూరో సర్జరీ సెమినార్ హాల్లో బుధవారం ట్రామాటిక్ బ్రెయిన్ ఇంజూరీ (టీబీఐ)పై అవగాహన సదస్సు నిర్వహించారు. న్యూరో సర్జరీ విభాగాధిపతి డాక్టర్ ఎంవీ విజయశేఖర్, ప్రొఫెసర్ డాక్టర్ కోదండగిరిరావు ఆధ్వర్యంలో జరిగిన సదస్సుకు ముఖ్య అతిథులుగా ఆర్ఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.విష్ణువర్ధన్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎంపీఆర్ విఠల్, గౌరవ అతిథిగా డాక్టర్ కె.బాబ్జీ హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయశేఖర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ప్రాణాపాయ తీవ్రత తగ్గించడంలో అంబులెన్స్ సిబ్బంది పాత్ర కీలకమన్నారు. ఆసుపత్రికి వచ్చిన క్షతగాత్రుడికి గోల్డెన్ అవర్‌లో వైద్యులు అందించాల్సిన వైద్య సేవలపట్ల అత్యవసర విభాగం వైద్యులకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలపై పలు ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, పాఠశాలలు, లారీ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లకు పోలీస్, రవాణా శాఖలతో వైద్యులు సమన్వయం చేసుకుంటూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామన్నారు. ఆసుపత్రిలో వైద్య సేవల అనంతరం డిశ్చార్జ్ అయి ఇంటికి వెళ్లిన వారికి తప్పనిసరిగా ఫిజియోథెరపీ అవసరముంటుందన్నారు. సదస్సులో క్యాజువాలిటీ విభాగాధిపతి డాక్టర్ సత్యవాణి, డాక్టర్ శివకుమార్, ఏఆర్ఎంవో డాక్టర్ లావణ్య, సీఎంవో డాక్టర్ అరీఫానస్రీన్, డాక్టర్ రష్మిత, డాక్టర్ లక్ష్మి కీర్తి, డాక్టర్ సుష్మ, డాక్టర్ సుందరచంద్ర, డాక్టర్ ఎడ్వర్డ్, డాక్టర్ భానుహరీష్, పీజీ వైద్యులు, అంబులెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.



గతంలో నేలకోట నుంచి మోతుగూడెం ఆసుపత్రికి తీసుకొస్తున్న దృశ్యం(ఫైల్)

నేలకోట వంతెన నిర్మాణం కలేనా ?



నేలకోట గ్రామం నుంచి మోతుగూడెం రహదారిని వంతెనను పరిశీలిస్తున్న చింతూరు ఐటీడీఏ పీవో అపూర్వభరత్(ఫైల్)

- ఏళ్లు గడుస్తున్నా కానరాని అభివృద్ధి
- రవాణా సౌకర్యం లేక పడరాని పాట్లు
- ఆసుపత్రికి వెళ్లాలంటే డోలి కట్టాల్సిందే
- వర్షాకాలంలో గిరిజనుల నరకయాతన
- హామీలతో కాలం వెళ్లదీస్తున్న నాయకులు

మోతుగూడెం, మే 7 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్లు గడుస్తున్న ఇంకా ఏజెన్సీలో పలు గ్రామాలకు రవాణా సౌకర్యం లేదంటే ఆశ్చర్యం కలుగుతోంది. గిరిజన ప్రాంతాల్లో రోడ్లు లేక గిరిజనులు నేటికీ కాలినడకనే మండల కేంద్రాలకు చేరుకునే దుస్థితి నెలకొంది. వాగులు, వంకలు దాటి బయటకు రావాలంటే గిరిజనులు పడే కష్టాలు అన్నీఇన్నీ కావు. గిరిజనుల సమస్యలను ప్రజాప్రతి నిధులు అధికారులు, ప్రభుత్వాలుకానీ పట్టించుకోవడం లేదు. వర్షాకాలంలో గిరిజనులు బాధలు వర్ణనాతీతం. రోగం వచ్చి నా, ఏదైనా అత్యవసర పనులు పడినా బయట ప్రపం చానికి రావాలంటే నరకమే. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం మోతుగూడెంలో అలాంటి గ్రామాలు నేటికీ ఉన్నాయం టే ఆశ్చర్యం వేయకమానదు. విభజనకు ముందు, విభజన తర్వాత చింతూరులో కొత్తగా గిరిజనుల అభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన ఐటీడీఏ ఇక్కడ ప్రజలను పట్టించుకోవడంలేదని విమర్శలు ఉన్నాయి. చింతూరు మండలం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని నేలకోట గ్రామస్థులు మోతుగూడెం రావాలంటే నేటికీ రవాణా మార్గంలేదు. వాగులుదాటి రాళ్ల దారిలోనే కష్టాలు పడుతూ రావాలి. వర్షాకాలంలో వాగులు పొంగితే ఈ గ్రామస్థులు బయట ప్రపంచానికి రావడం కష్టమే. ఆ సమయంలో ఏదైనా ఆపద వస్తే ప్రాణాలు గాలికి పోవాల్సిందే. ఈ ప్రాంతంలో ఉన్న చిన్న చిన్న వాగులపై వంతెనలు నిర్మిస్తే ఈ ప్రాంతాల్లోని వారికి రవాణా మార్గం సులభం అవుతుంది. ఎన్నికల అప్పుడు ప్రజాప్రతినిధులు వచ్చి వంతెన నిర్మిస్తామని హామీలు ఇస్తున్నా కార్యరూపం దాల్చడం లేదు. ఈ ప్రాంతం గిరిజనులు ఇంకా వెనుకబాటుతనంగా ఉంటున్నారు. గర్భిణులు అనారోగ్యంగా ఉంటే ఆ గ్రామానికి నేలకోట నుంచి మోతుగూడెం రావడానికి రవాణా సౌకర్యంలేదు. మోతు గూడెం నుంచి నేలకోట ఆరు కిలోమీటర్లు. నేలకోట నుంచి దబ్బ గూడెం ప్రాథమిక ఆసుపత్రికి చుట్టూ తిరిగి వెళితే 15 కిలోమీటర్లు వస్తోంది. మెరుగైన వైద్యం కోసం మండల కేంద్రానికి చింతూరు వెళ్లాలంటే 30కిలోమీటర్లు వెళ్లాలి. నేలకోటకు మోతుగూడెంకు వంతెన నిర్మిస్తే వైద్య సౌకర్యం, నిత్యావసర సరుకులు దగ్గరగా ఉంటుందని గ్రామస్థులు చెబుతున్నారు. గతంలో గర్భిణులు అనారోగ్యంగా ఉంటే గ్రామానికి వాహనాలు వచ్చే అవకాశం లేదు. దీంతో గ్రామస్థులు నేలకోట నుంచి మోతుగూడెం ప్రాథమిక ఆసుపత్రికి మంచంపై జట్టీలు కట్టి మోసుకొని తీసుకువెళతారు. ప్రజలు నిత్యావసర సరుకులు తెచ్చుకోవాలన్నా వాగులు, అడవులు దాటి రావాల్సిందే. ఇప్పటికైనా అధికారులు స్పందించి చింతూరు మండలంలో రోడ్డు మార్గంలేని గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని, వాగుపై వంతెనలు నిర్మించాలని గిరిజనులు కోరుతున్నారు.

నేలకోట గ్రామాన్ని సందర్శించిన పీవో

నేలకోట గ్రామస్తులు రెండు నెలల క్రితం చింతూరు ఐటీడీఏ పీవో అపూర్వ భరత్‌ను కలిసి నేలకోట నుంచి మోతుగూడెం రహదారి బ్రిడ్జి వేయాలని ఐటీడీఏ పీవో వినతి పత్రం అంద జేశారు. స్పందించిన ఐటీడీఏ పీవో నేలకోట రహదారి మార్గాన్ని పరిశీలిస్తూ నేలకోట అడవి మార్గం ద్వారా మోతుగూడెం వరకు నడుచుకుంటూ వచ్చారు. సమస్యపై అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఐటీడీఏ పీవో తెలిపారు. వచ్చేది వర్షాకాలం దయవుంచి సంబంధిత అధికారులు స్పందించి మాకు వంతెన నిర్మాణం పనులు చేయాలని నేలకోట గ్రామస్తులందరూ కోరుతున్నారు.

ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐల్లో ప్రవేశానికి సర్టిఫికెట్ల ధ్రువీకరణ

కార్పొరేషన్ (కాకినాడ), మే 7(ఆంధ్ర జ్యోతి): కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐల్లో 2025-26 సంవత్సరానికి ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు సమీపంలోని ఏదైనా ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ, లేదా జిల్లా ఉపాధి కార్యాలయం అమలాపురంలో ఏర్పాటుచేసిన వెరిఫికేషన్ కేంద్రంలో అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్, ఆన్‌లైన్ నమోదు పత్రంతో హాజరై ఈనెల 26న సాయంత్రం 5 గంటలలోపు సర్టిఫికెట్స్ ధ్రువీకరించుకోవాలని తెలిపారు. వెరిఫికేషన్ చేయించుకొని వారి అడ్మిషన్ పొందడానికి అనర్హులు అవుతారన్నారు. కాకినాడ, కోనసీమజిల్లాలో గల ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలలో అడ్మిషన్ పొందలేరని, కాకినాడ, కోనసీమ జిల్లాల అడ్మిషన్స్ కన్వీనర్, కాకినాడ ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ ఎం.వేణుగోపాల్ వర్మ తెలిపారు. దరఖాస్తు చేసుకునేటప్పుడు ఏవైనా సందేహాలు వస్తే 0884-2348 182, 9440408182లో సంప్రదించాలన్నారు.

మన్యంలో మళ్లీ మావోయిస్టుల అలజడి

- తీగలమెట్ట ఎన్‌కౌంటర్ అనంతరం కానరాని కదలికలు
- ఛత్తీస్‌గఢ్ ఏరివేత నేపథ్యంలో ఐదేళ్ల తర్వాత ఇటు తరలుతున్న దళాలు

(ఆంధ్రజ్యోతి-రంపచోడవరం)

గత ఐదేళ్లుగా ఎటువంటి మావోయిస్టుల కదలికలు లేకుండా ప్రశాంతంగా ఉన్న రంప మన్యంలో మళ్లీ మావోయిస్టుల అలజడి మొదలైంది. రంపచోడవరం డివిజన్‌కు సరిహద్దుల్లో విశాఖ జిల్లా రూరల్ కొయ్యూరు మండలం మంప పోలీసుస్టేషన్ పరిధిలో 2021 సెప్టెంబర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్ అనంతరం ఏవోబీలోనే మావోయిస్టుల నిష్క్రమణ ప్రారంభమైంది. తదనంతరం రంపచోడవరం డివిజన్లో పూర్తిగా మావోయిస్టులు కదలికలు లేకుండా పోయాయి. 2024చివర్లో నుంచి మళ్లీ మావోయిస్టుల కదలికలు ఇటుగా మళ్లుతూ వచ్చాయి. ఎప్పటికప్పుడు సమగ్రమైన నిఘా సమాచారంతో మావోయిస్టుల కట్టడికి పోలీసు యంత్రాంగం చేపట్టిన చర్యలు వారిని నిలువరిస్తూ వచ్చాయి. అయితే ఇటీవలకాలంలో మావోలకు ఎంతో పట్టుఉన్న ఛత్తీస్‌గఢ్, దానికి సరిహద్దుగా ఉన్న ఒడిశాలోని మల్కన్‌గిరి ప్రాంతాల్లో వారి ఉనికే ప్రశ్నార్థకంగా మార డంతో క్రమేణా సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లే దిశగా మావోయిస్టులు వ్యవహరిస్తూ వచ్చారు. ముఖ్యంగా ఎంతో సురక్షితమనుకున్న ఛత్తీస్‌గఢ్ కూడా మావోయి స్టుల చేయిదాటిపో యే పరిణామాలు చోటు చేసుకోవడంతో ఆయా నేతలు వారి స్వరాష్ట్రాలకు తరలిపోయే వ్యూహాలను అనుసరించడంతో ఏవోబీలోకి మావోయిస్టులు తరలివస్తున్నారన్న సమాచారం పోలీసులకు ఉంది. దీంతో ఆయా ప్రాంతాలపై ఇప్పటికే నిఘా పెంచి గాలింపును ముమ్మరం చేశారు. గత రెండు నెలలుగా రంపచోడవరం డివిజన్లో మావోయిస్టుల కదలిక లను పోలీసులు గుర్తించారు. మారేడుమిల్లి మండలం గుడెసకొండల్లో ఈ సంవత్సరం ఫిబ్రవరి చివర్లో 90 మంది వరకూ మావో యిస్టులు సమావేశమయ్యారు. దీనిపై కేసు కూడా నమోదైంది. అనంతరం పోలీసులు మావోయిస్టుల కదలికలపై నిఘాలను పెంచి ఎక్కడికక్కడ గాలింపును ముమ్మరం చేశారు. సుమారు 10 రోజుల కిందట వై.రామవరం మండలం సరిహద్దుల్లోని విశాఖరూరల్ కొయ్యూరు పోలీసు స్టేషన్ పరిధిలో మావోయిస్టుల కదలికల నేపథ్యంలో అక్కడకు చేరుకున్న పోలీసులకు, మావోయిస్టులకు ఎదురుకాల్పులు జరిగాయి. దీంతో మావోయిస్టులు ఇక్కడకు పెద్దఎత్తున చొరబడినట్టు ధ్రువీకరించుకున్న పోలీసులు పెద్ద ఎత్తున గాలింపు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా బుధవారం వై.రామవరం మండలం శేషరాయి అడవుల్లో పోలీసులకు మావోయిస్టులు తారసపడడంతో ఎదురుకాల్పులు జరగడం, పలువురు మావోయిస్టులు హతమై, ఇద్దరు కీలక నేతల మృతదేహాలు లభ్యం కావడంతో మన్యంలో మళ్లీ అలజడి మొదలైనట్టయింది. ఈ ఘటనలో మృతి చెందిన వారిలో ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు జగన్, డివిజనల్ కమిటీ సభ్యుడు రమేష్‌లు ఉన్నారని పోలీసులు ప్రాథమిక దర్యాప్తులో తెలిసింది. కాగా మరో ముఖ్య మహిళా నేత అనిత తప్పించుకున్నట్టు తెలుస్తోంది. అయితే మృతుల సంఖ్యపై ఇంకా స్పష్టత రాలేదు.



గోదావరి గట్టుపై రివర్ ఫ్రంట్ వ్యూ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసు, ఎమ్మెల్సీ వీర్రాజు, కలెక్టర్ ప్రశాంతి

సుందర నగరంగా రాజమహేంద్రి

- పక్కా ప్రణాళికతో ముందుకు : కలెక్టర్ ప్రశాంతి
- రిఫర్ ఫ్రంట్ అభివృద్ధి ఓ మైలురాయి : ఎమ్మెల్యే ఆదిరెడ్డి
- హాజరైన ఎమ్మెల్యే బత్తుల, ఎమ్మెల్సీ సోము

రాజమహేంద్రవరం, మే 7(ఆంధ్రజ్యోతి) : గోదావరి నదీ తీరాన ఉన్న రాజమహేంద్రవరం నగరాన్ని సుందరంగా, ఆహ్లాదంగా తీర్చిదిద్దడానికి పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతున్నామని తూర్పుగోదావరిజిల్లా కలెక్టర్ ప్రశాంతి అన్నారు. పుష్కర సమయంలో ప్రతిరోజూ 10 లక్షలమంది ఈ ప్రాంతానికి వస్తారని అంచనా వేస్తున్నామని ఆమె చెప్పారు. కలెక్టర్ ప్రశాంతి, సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రూ.8 కోట్లతో చేయనున్న రివర్ ఫ్రంట్ అప్పర్ ప్రొమినెడ్ అభివృద్ధి పనులకు గోదావరి గట్టున ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బుధవారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణచౌదరి, రాజమహేంద్రవరం మునిసిపల్ కమిషనర్ కేతన్‌గార్గ్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు తదితరులు పాల్గొని తొలుతగా శిలాఫలకాన్ని ఆవిష్కరించి, గ్యాలరీలోని నమూనా ఫొటోలను తిలకించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ గత పుష్కరాలకు కేవలం ఘాట్లను మాత్రమే అభివృద్ధి చేసుకున్నామని, ఇప్పుడు అన్నివిధాలా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టు కింద కేంద్ర పర్యాటకశాఖ ద్వారా రూ.100 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. ఈ నిధుల్లో రూ.97 కోట్లు రాజమహేంద్రవరానికే కేటాయించడం జరిగిందన్నారు. రానున్న ఆరునెలల్లో నగరంలోని 22 పార్కులను పూర్తి స్థాయిలో అభివృద్ధిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. అయితే.. అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నా.. వాటిని పరిరక్షించే బాధ్యత మాత్రం నగర పౌరులదేనని ఆమె పేర్కొన్నారు. రోడ్లు, పార్కులు వంటివి నిరంతరం పరిశుభ్రంగా ఉంచడంలో వారు కీలక బాధ్యత పోషించాలన్నారు. 2027 నాటికి నగరాన్ని ఇండోర్ నగరానికి మించి సుందరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ సాంస్కృతిక రాజధానిగా ఉన్న రాజమహేంద్రవరాన్ని టూరిజం హబ్‌గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని, రివర్ ఫ్రంట్ అభివృద్ధి అనేది నగర ప్రజల 15 ఏళ్ల కలని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఎంపీ పురందేశ్వరితో కలిసి ఈ ప్రాంతంలో ప్రచారం సమయంలో రాజమహేంద్రవరాన్ని టూరిజంహబ్‌గా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చామన్నారు. లోయర్ ప్రొమినెడ్ పనులు రూ.14 కోట్లతో త్వరలోనే ప్రారంభమవుతాయని తెలిపారు. ప్రస్తుతం గోదావరి గట్టుపై ఉన్న ప్రముఖుల విగ్రహాలను తొలగి స్తున్నామని వైసీపీ అప్పుడే తప్పుడు ప్రచారం మొదలు పెట్టిందని విమర్శించారు. ఆ విగ్రహాలను తొలగించబోమని, మరింత శోభ తీసుకొచ్చే విధంగా ఏర్పాటుచేస్తామన్నారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ ఈ ప్రాంతాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేయ డానికి పుష్కరాలు ఓ వేదికని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని నిధులు సమీకరించి మరింత అభివృద్ధి దిశగా అడుగులు వేద్దామ న్నారు. రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణచౌదరి మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో రాజమహేంద్రవరం ప్రజలు పెనుమార్పులను చూడబోతున్నారన్నారు. రివర్ ఫ్రంట్ అప్పర్ ప్రొమినెడ్‌తో పాటు.. దిగువన వేమగిరి నుంచి బొబ్బర్లంక వరకూ గోదావరి గట్టును అభివృద్ధి చేయడానికి ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు. రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ ఓవైపు గోదావరినది, మరోవైపు మన్యం, కోనసీమ అందాలు ఈ ప్రాంత పర్యాటకానికి దోహదప డుతున్నాయన్నారు. మునిసిపల్ కమిషనర్ కేతన్‌గార్గ్ మాట్లాడుతూ గత పది నెలల కాలంలో నగరంలో రూ.220 కోట్ల మేర అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. వీటిలో రూ.128కోట్ల పుష్కరాల పనులు ఉన్నాయన్నారు. ఈ ఏడాదిలో ఇప్పటివరకూ రూ.29 కోట్లతో పనులు మొదలు పెట్టామన్నారు. చివరి కాలనీ వరకూ రూ.కోటితో వీధి లైట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. తొలి దశలో మూడు జంక్షన్ల అభివృద్ధి జరుగుతుందన్నారు. పన్నుల వసూళ్లలో రాజమహేంద్రవరాన్ని ఏపీలోనే మొదటి స్థానంలో నిలిపినందుకు ప్రజలకు కృతజ్ఞతలు చెబుతు న్నామన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు చల్లా శంకర్రావు, గన్నికృష్ణ పాల్గొన్నారు.

వానమ్మో..

బుధవారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. కుండపోతగా రావడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. వాహనదారులు, పనులకు వెళ్లేవారు వామ్మో ఇదేం వానంటూ కంగారుపడ్డారు


కొత్తపేటలో...


కె.గంగవరంలో...



కాకినాడలో...

జేసీబీ, గోడకు మధ్యలో ఇరుక్కుని వ్యక్తి మృతి


వాసు (ఫైల్)

ఎటపాక, మే 7 (ఆంధ్రజ్యోతి): జేసీబీ సాయంతో ఇసుకను అన్‌లోడు చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు జేసీబీ, గోడకు మధ్యలో ఇరుక్కుకుని భద్రాచలానికి చెందిన పగడాల శ్రీనివాస్‌రెడ్డి అలియాజ్ అంబికా వాసు (45) మృతిచెందాడు. ఈ ఘటన అల్లూరి జిల్లా ఎటపాక మండలం మేడివాయిలో మంగళవారం అర్ధరాత్రి జరిగింది. మేడివాయిలోని ఓ భవన నిర్మాణ పనులకు వాసు ఇసుకను తెలంగాణలోని చర్ల నుంచి తరలించాడు. అయితే ఇసుక టిప్పర్ ఇసుకను లోడ్ చేసేందుకు వస్తున్న క్రమంలో గుంతలో కూరుకుపోయింది. దీంతో వాసు జేసీబీని తీసుకొచ్చి టిప్పర్‌లోని ఇసుకను అన్‌లోడు చేస్తుండగా పట్టుకోల్పోయి జేసీబీ అదుపుతప్పింది. ఆ సమయంలో వెనుక గోడ పక్కన ఉన్న వాసు గోడ, జేసీబీ మధ్యలో ఇరుక్కుపోయాడు. వెంటనే అతడిని వైద్యం కోసం భద్రాచలానికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్టు ధ్రువీకరించారు. ఈ ఘటనపై పోలీసులకు ఏఫిర్యాదు అందలేదు.

పాండవ నదిలో మహిళ మృతదేహం లభ్యం


లభ్యమైన మహిళ మృతదేహం

తుని రూరల్, మే 7 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా తుని పట్టణ శివారు కత్రాలకొండ సమీపంలో పాండవ నదిలో గుర్తు తెలియని మహిళ మృతదేహం ఉండటాన్ని స్థానికులు గుర్తించారు. తుని పట్టణ పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్‌ఐ విజయబాబు సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని బయటకు తీశారు. ప్రమాదవశాత్తు మరణమా లేక ఆత్మహత్యా అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ విజయబాబు తెలిపారు. సంబంధీకులు ఎవరైనా ఉంటే పోలీసులను సంప్రదించాలని కోరారు.

వడదెబ్బకు 'ఉపాధి' కూలీ మృతి


గోవిందు మృతదేహం వద్ద తోటి కూలీలు

జగ్గంపేట రూరల్, మే 7 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం నరేంద్రపట్నం గ్రామంలో ఉపాధి పనులు చేస్తుండగా బొబ్బరాడ గోవిందు (52) మృతిచెందినట్టు అధికారులు తెలిపారు. పనులు చేస్తుండగా అకస్మాత్తుగా స్పృహ తప్పి పడిపోవడంతో తోటి కూలీలు గట్టు మీదకు చేర్చారు. అయితే గోవిందు వడదెబ్బ తాళలేక మృతి చెందినట్టు ఉపాధి అధికారులు తెలిపారు.

మనస్తాపంతో ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

జగ్గంపేట, మే 7 (ఆంధ్రజ్యోతి): అప్పుల బాధ తాళలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. కాకినాడ జిల్లా జగ్గంపేట కమ్మవీధికి చెందిన ఇమ్మళ్ళ సత్యనారాయణ కుమారుడు గౌతమ్‌కుమార్ అలియాస్ రాజు(20) కాకినాడలో వ్యాపారం చేస్తున్నాడు. వ్యాపారం నిమిత్తం తండ్రి ఎకరం భూమి అమ్మి రూ.కోటి వరకు కొడుక్కి ఇచ్చాడు. వ్యాపారంలో నష్టంతో పాటు అతడికి రావాల్సిన సొమ్ము రాకపోవడంతో మనస్తాపానికి గురైన గౌతమ్ కుమార్ తండ్రి పొలంలోకి వెళ్లిన సమయంలో చీరతో ఫ్యాన్‌కు ఉరేసుకుని బుధవారం ఆత్మహత్య చేసుకున్నట్టు జగ్గంపేట సీఐ వైఆర్‌కె శ్రీనివాస్ తెలిపారు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

అత్యంత అమానుషం!

పిఠాపురంలో ఆరు నెలల చిన్నారిని నూతిలో పడేసిన వైనం

- ఆపై క్షుద్రపూజలు
- బంధువులపైనే అనుమానాలు

కాకినాడ జిల్లా పిఠాపురంలో అత్యంత అమానవీయ, అమానుష సంఘటన జరిగింది. ముక్కు పచ్చలారని ఆరునెలల చిన్నారిని నూతిలో పడవేయడమే గాక అదే ఇంటి వద్ద క్షుద్రపూజలు చేశారు. ఈ సంఘటన తీవ్ర కలకలం సృష్టించింది.


యశ్విత (ఫైల్)


నూతిలో చిన్నారి మృతదేహం


కుంకుమ, పసుపు, నిమ్మకాయలు


వేదనలో చిన్నారి తల్లి శైలజ

పిఠాపురం, మే 7 (ఆంధ్రజ్యోతి): పిఠాపురం మండలం నరసింగపురానికి చెందిన టైల్స్ పని చేసే పెదపాటి సతీష్‌కు పట్టణంలోని యానాదుల కాలనీకి చెందిన శైలజ ప్రేమించుకుని రెండేళ్ల క్రితం కులాంతర వివాహం చేసుకున్నారు. వీరికి ఆరునెలల చిన్నారి యశ్విత ఉంది. ప్రస్తుతం శైలజ పట్టణంలోని జగ్గయ్యచెరువు కాలనీలోని అమ్మగారి ఇంటి వద్ద ఉంటోంది. రోజు మాదిరిగానే మంగళవారం రాత్రి ఇంటి వద్ద కింద గదిలో చిన్నారి యశ్విత, తల్లి శైలజ, అమ్మమ్మ, బంధువులు, మేడపై తాతయ్య దుర్గారావు మరొకరు నిద్రించారు. అర్ధరాత్రి ఒంటి గంట దాటిన తర్వాత పాప కనబడడం లేదని చిన్నారి తాత దుర్గారావు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు, కుటుంబసభ్యులు చూడగా ఇంటి పక్కనే ఉన్న బావి(నూతి) వద్ద చిన్నారి అమ్మమ్మ సెల్‌ఫోన్ కనిపించింది. దీంతో నూతిలో వెతకగా చిన్నారి పడి ఉండటాన్ని గమనించారు. అనంతరం చిన్నారి మృతదేహాన్ని వెలికి తీశారు. అదే సమయంలో చిన్నారి ఇంటి వద్ద క్షుద్రపూజల ఆనవాళ్లు కనిపించాయి. ఇంటి బయట కుంకుమ, పసుపు, నిమ్మకాయలు ఇతర పూజా సామాగ్రి పడి ఉండటం కలకలం రేపింది. ఈ సంఘటన జరిగిన సమయంలో చిన్నారి తండ్రి సతీష్ నరసింగపురంలోని తన ఇంటి వద్ద ఉన్నాడు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి చిన్నారి మృతదేహాన్ని పిఠాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

అన్నీ అనుమానాలే

చిన్నారి నూతిలో పడి మరణించడం, క్షుద్రపూజల ఆనవాళ్లు కనిపించడంపై కుటుంబసభ్యులు, బంధువులు చెబుతున్న సమాధానాలు పొంతనలేకుండా ఉండటంతో పోలీసులు వారిని విచారిస్తున్నారు. తల్లి పక్కన నిద్రించిన చిన్నారిని ఎవరు తీసుకెళ్లారు, ఎవరు నూతిలో పడవేశారు, క్షుద్రపూజల సామాగ్రి అక్కడ ఎందుకు ఉంది తదితర ప్రశ్నలు తలెత్తుతున్నాయి. చిన్నారిని నూతిలో పడవేసినట్టు అర్ధరాత్రి దాటిన తర్వాత పడుకున్న ఇతర కుటుంబసభ్యులకు ఎలా తెలిసింది, అర్ధరాత్రే పోలీసులకు ఎలా ఫిర్యాదు చేశారు తదితర అంశాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బయట వ్యక్తులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని, ఇందులో బంధువుల ప్రమేయం ఉండవచ్చనే కోణంలో విచారణ సాగిస్తున్నారు. కాకినాడ ఏఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్, పిఠాపురం సీఐ జి.శ్రీనివాస్, పట్టణ ఎస్‌ఐ మణికుమార్‌లు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీమ్ సభ్యులు అక్కడ ఆధారాలు సేకరించారు.

కఠినంగా శిక్షించాలి

ముక్కుపచ్చలారని ఆరునెలల చిన్నారిని నూతిలో పడవేయడానికి ఎలా మనస్సు వచ్చిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలిసిన వెంటనే తెల్లవారుజాము సమయంలో ఇంటి పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు భారీగా తరలివచ్చారు. క్షుద్రపూజలు కోసం చిన్నారిని ఈ విధంగా చేసి ఉంటారని వారు అభిప్రాయపడుతున్నారు. ఇటువంటి అమానుష సంఘటనకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

జైళ్ల శాఖలో కృత్రిమ మేథ

డీజీ అంజనీ కుమార్


సెంట్రల్ జైలును పరిశీలిస్తున్న అంజనీ కుమార్

రాజమహేంద్రవరం, మే 7(ఆంధ్రజ్యోతి): జైళ్ల శాఖలో కృత్రిమ మేథ ఉపయోగించి గార్డింగ్ సిబ్బందిపై ప్రస్తుతం ఉన్న భారాన్ని తగ్గించడంతోపాటు మరింత పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టబోతున్నామని జైళ్ల శాఖ డీజీ అంజనీ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆయన తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో కేంద్ర కారాగారాన్ని, మహిళా ప్రత్యేక కారాగారాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాట్సప్ గవర్నెన్స్, కృత్రిమ మేథ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన పరిపాలన అందించాలని సీఎం చంద్రబాబు సంకల్పించారన్నారు. జైళ్లలో కూడా వాటిని వినియోగించుకునే అవకాశాన్ని పరిశీలిస్తున్నామన్నారు. ఖైదీలతో మాట్లాడి సమస్యలు, సౌకర్యాలు, వైద్య సదుపాయాలపై ఆరా తీశారు. కొందరు ఖైదీలు వారి ఇబ్బందులను విన్నవించుకోగా నిబంధనలను అనుసరించి వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ-ములాఖత్ ద్వారా ఖైదీలు వారి ఇంటికి నేరుగా వీడియోకాల్ ద్వారా మాట్లాడుకోడానికి చర్యలు చేపట్టామన్నారు. డీజీని కలెక్టర్ ప్రశాంతి, ఎస్పీ నరసింహ కిషోర్, మున్సిపల్ కమిషనర్ కేతన్‌గార్గ్ మర్యాద పూర్వకంగా కలిసి పలుఅంశాలపై చర్చించారు. జైళ్ల శాఖ కోస్తాంధ్ర ప్రాంత డీఐజీ రవికిరణ్, పర్యవేక్షణాధికారి రాహుల్ పాల్గొన్నారు.

'సాంకేతికతలో భారత్ గ్లోబల్ లీడర్'


ప్రసంగిస్తున్న డాక్టర్ సీవీ.సర్వేశ్వరశర్మ

అమలాపురం, మే 7 (ఆంధ్రజ్యోతి): సాంకేతికతలో భారత్ గ్లోబల్ లీడర్ కానుందని సైన్స్ పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ సీవీ సర్వేశ్వరశర్మ అన్నారు. జాతీయ సాంకేతిక దినోత్సవం సందర్భంగా కోనసీమ జిల్లా అమలాపురం కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో బుధవారం ఏర్పాటుచేసిన కోనసీమ సైన్స్ పరిషత్ 2014వ సభలో డాక్టర్ సర్వేశ్వరశర్మ ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. ఐటీ, బయోటెక్నాలజీ, ఏరోస్పేస్, న్యూక్లియర్ సైన్సు తయారీ టెక్నాలజీ, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ వంటి అనేక రంగాల్లో భారత్ పురోగమన దిశలో ఉందని చెప్పారు. నన్నయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ ఎం.గోపాలకృష్ణ మాట్లాడుతూ సాంకేతిక దినోత్సవం రోజున మన దేశం సాధిస్తున్న అద్భుత విజయాలను వివరిస్తూ విద్యార్థుల్లో, ప్రజల్లో స్ఫూర్తి కల్పించాలనే ఉద్దేశంతో ఈకార్యక్రమాలు దేశమంతటా చేస్తున్నారని వివరించారు. స్కూల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎమ్.శ్యామలరావు మాట్లాడుతూ 1998 మే 11న తొలి స్వదేశీయ విమానం హంసా-3ని పరీక్షించారన్నారు. అదే రోజున త్రిశూల్ క్షిపణిని భారత్ విజయవంతంగా పరీక్షించిందన్నారు. వీటి జ్ఞాపకార్థం మాజీ ప్రధాని వాజ్‌పేయ్ మే 11 జాతీయ సాంకేతిక దినోత్సవంగా ప్రకటించారన్నారు. 2025 సంవత్సరానికి ఈ దినోత్సవ ఇతివృత్తంగా ఆవిష్కరణల ద్వారా సుస్థిర రేపటిని సాధించడం అని డాక్టర్ శ్రీరామచంద్రమూర్తి తెలిపారు.

ఆడుకుంటూ నూతిలో పడి ఆరేళ్ల బాలుడు దుర్మరణం

సామర్లకోటలో విషాద సంఘటన


హేమంత్ (ఫైల్‌ఫొటో)


నూతిలో నుంచి బాలుడి మృతదేహాన్ని పైకి తీసుకువచ్చిన రెస్క్యూ టీమ్

సామర్లకోట, మే 7 (ఆంధ్రజ్యోతి): ఇంటి ఎదురుగా ఖాళీస్థలంలో సరదాగా ఆడుకుంటున్న ఆరేళ్ల బాలుడు ప్రమాదవశాత్తూ సమీపంలోనే నూతిలో పడి దుర్మరణం పాలైన సంఘటన బుధవారం రాత్రి కాకినాడ జిల్లా సామర్లకోట అయోధ్యరామపురంలో జరిగింది. హేమంత్ తల్లి చావా రాధ కిరాణా షాపులో పనిచేస్తుండగా తండ్రి సతీష్ కూలీపనులు చేస్తుంటాడు. బాలుడికి అక్క కూడా ఉంది. పిల్లలిద్దరినీ తాత, అమ్మమ్మల వద్ద ఉంచి తల్లిదండ్రులు రోజూ పనులకు వెళ్తుంటారు. అదే క్రమంలో బుధవారం ఇంటి వద్ద వదిలివేయడంతో సమీపాన ఉన్న ఖాళీ స్థలంలో అక్కతో కలిసి ఆడుకుంటున్నాడు హేమంత్. అక్కడే నూతి సమీపంలో గోలెం ఉండడంతో గోలెం ఎక్కి నూతిలోకి చూసే ప్రయత్నంలో ప్రమాదవశాత్తూ నూతిలోకి పడి పోయాడు. హేమంత్ అక్క సమీపంలో ఉన్న పలువురికి విషయం చెప్పింది. అలాగే ప్రమాద సమాచారాన్ని సమీపంలోనే ఉన్న టీడీపీ కార్యకర్త పెద్దాపురం అగ్నిమాపక శాఖ అధికారులకు అందించగా హుటాహుటిన సంఘటనా స్థలికి చేరుకుని నూతిలో పడిన బాలుడిని రక్షించేందుకు చేసిన ప్రయత్నాలు పూర్తిగా విఫలమయ్యాయి. తాళ్ల సాయంతో నూతిలోకి సిబ్బంది దిగినప్పటికీ అప్పటికే పైనుంచి సుమారు 70 అడుగుల లోతులో ఉన్న నూతిలో బాలుడు మృతి చెంది ఉండడాన్ని గుర్తించి మృతదేహాన్ని పైకి చేర్చారు. పై నుంచి కిందికిపడడంతో తలకు బలమైన గాయమై మృతిచెందినట్టు ప్రాథమికంగా గుర్తించారు. కుమారుడు మృతిచెందిన విషయం తెలిసి బాలుడి తలిదండ్రులు ఘటనా స్థలికి చేరుకున్నారు. అల్లారుముద్దుగా పెంచుకున్న కొడుకు విగతజీవుగా మారడంతో కన్నీరుమున్నీరుగా విలపించారు. సామర్లకోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

28.6 టన్నుల రేషన్ బియ్యం పట్టివేత

తొండంగి, మే 7 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా తొండంగి మండలం బెండపూడి శివారు తమ్మయ్యపేట వద్ద అక్రమంగా తరలిస్తున్న 28.6 టన్నుల రేషన్ బియ్యాన్ని జిల్లా పౌరసరఫరా అధికారి రుద్రరాజు సత్యన్నారాయణ రాజు సిబ్బందితో దాడి చేసి స్వాధీనం చేసుకున్నారు. బుధవారం తెల్లవారుజామున ఏపీ 39 యుడి 6507 అశోక్‌లేలాండ్ లారీలో విశాఖపట్నం పోర్టుకు అక్రమంగా పీడీఎస్ బియ్యం తరలిస్తున్నట్టు వచ్చిన సమాచారం మేరకు డీఎస్‌వో సత్యన్నారాయణరాజు, డిప్యూటీ తహశీల్దార్లు బి.రాజు, వీరాస్వామిలతో కలిసి దాడి చేశారు. నల్లజర్లకు చెందిన శ్రీవినాయక ట్రేడర్స్ మద్దు సత్యన్నారాయణ, లారీ డ్రైవర్ గొలుసు శంకర్రావు అనధికార తరలింపునకు పాల్పడుతున్నట్టు గుర్తించి వారిపై 6ఏకేసు నమోదు చేసినట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న సరుకు లారీతో కలిపి రూ.29 లక్షలు ఉంటుందని, దీనిపై తొండంగి పోలీసు స్టేషన్లో క్రిమినల్ కేసు నమోదుచేశామన్నారు.


స్వాధీనం చేసుకున్న లారీతో పౌరసరఫరా శాఖ అధికారులు

సీఎంపై అభ్యంతరకర పోస్టు పెట్టిన వ్యక్తిపై కేసు

● పోలీసుల అదుపులో నిందితుడు ● ఆంధ్రజ్యోతి వార్తకు స్పందన

కోరుకొండ, మే 7 (ఆంధ్రజ్యోతి): సీఎంపై అభ్యంతరకర పోస్టు పెట్టిన వ్యక్తిపై డీజీపీకి ఫిర్యాదు చేస్తాం అన్న ఆంధ్రజ్యోతి వార్తకు తూర్పుగోదావరి జిల్లా జిల్లా పోలీస్ యంత్రాంగం స్పందించింది. ఈ మేరకు రాష్ట్ర డీజీపీ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు మీద అభ్యంతరకర పోస్టు పెట్టిన వ్యక్తిని రాజానగరం నియోజకవర్గం ముగ్గళ్ళ గ్రామానికి చెందిన ఓగులనేని కృష్ణచైతన్యగా పోలీసులు గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి చర్యలు చేపట్టారు. గతంలో ఇతడు ఒక రౌడీషీటర్ ఫొటోతో సీఎం అని ఒక క్యాప్షన్ పెట్టి సోషల్ మీడియాతో పోస్టు పెట్టాడు. దీనిపై టీడీపీ శ్రేణులు ఆగ్రహించి కేసు పెట్టారు. ఈ మేరకు అభ్యంతరకర పోస్టుపై సీఎం టూర్‌ప్రోగ్రాం కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ తనయుడు పెందుర్తి అభిరాం డీజీపీ, ఎస్పీకి ఫిర్యాదు చేయడంపై ఈ వార్త ఆంధ్రజ్యోతి పత్రికలో ఏప్రిల్ 28న ప్రచురితమైంది. దీనిపై స్పందించిన జిల్లా పోలీసు యంత్రాంగం పోస్టు పెట్టిన అతడిని అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు.

లంచం నేరంపై ఆరుగురు ఉద్యోగులపై చర్యలు

కాకినాడ సిటీ, మే 7(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పెదపూడి మండలంలో 2020 జనవరి 24న జరిగిన ఏసీబీ దాడిలో పట్టుబడ్డ ఆరుగురు ఉద్యోగులపై ప్రభుత్వం క్రమశిక్షణ చర్యలకు దిగింది. పెదపూడి మండలం రిటైర్డ్ తహశీల్దార్ రాజ్యలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ శేఖ రరెడ్డి, వీఆర్వోలు సత్యనారాయణ, రాజు, వీఆర్వోలు చిన్నారావు, కుమార్‌కు నోటీసులు ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వారు విధి నిర్వహణలో రైతులకు సంబం.ధించి భూమలు ఆన్‌లైన్ చేసి పట్టాదారు పాస్ పుస్తకాల జారీకి లంచం తీసుకుంటూ పట్టుబడిన నేపథ్యంలో వివరణ ఇవ్వాలని నోటీసులు జారీ చేసింది.

దివిలిలో రెండు లారీలు ఢీ

పెద్దాపురం, మే 7 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం దివిలి సమీపంలో 2లారీలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదం ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. వర్షం కారణంగానే రెండు లారీలు అదుపుతప్పి ఢీకొన్నట్టు స్థానికులు తెలిపారు. లారీల మధ్య బైక్ పైఉన్న వ్యక్తి తప్పించుకున్నాడు. పెద్దాపురం పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

నగదు బ్యాగు దొంగిలించిన ఐదుగురి అరెస్టు


రాయవరంలో కేసు వివరాలను వెల్లడిస్తున్న ఎస్‌ఐ సురేష్‌బాబు

రాయవరం, మే 7 (ఆంధ్రజ్యోతి): బైక్‌పై వెళ్తున్న వ్యక్తి నుంచి నగదు బ్యాగును అపహరించుకుపోయిన కేసులో ఐదుగురిని అరెస్టు చేసినట్టు రాయవరం ఎస్‌ఐ డి.సురేష్‌బాబు బుధవారం విలేకర్లకు తెలిపారు. వివరాల ప్రకారం.. కోనసీమ జిల్లా రాయవరం గ్రామానికి చెందిన శెశెట్టి చిన్నికృష్ణ గత నెల 30న తన ఇంటి వద్ద నుంచి రూ.70వేల నగదు, ఎల్ఐసీ బాండ్‌లు, ఆధార్‌కార్డు, జిరాక్స్‌లు కలిగిన బ్యాగ్‌తో మోటారు బైక్‌పై రామచంద్రపురం బయలుదేరాడు. పసలపూడి సమీపంలోకి వచ్చేసరికి గుర్తుతెలియని వ్యక్తులు మోటారు సైకిల్‌పై వచ్చి చిన్నికృష్ణ బ్యాగు లాక్కుని పరారైనట్టు రాయవరం పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్‌ఐ కేసు నమోదు చేశారు. ఈనెల 6న రాయవరం మండలం లొల్ల సమీపంలో మోటారు సైకిళ్లను తనిఖీ చేస్తున్న సమయంలో 2 మోటారు సైకిళ్లపై వస్తున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని పోలీసులు విచారణ చేపట్టారు. చిన్నకృష్ణను నుంచి బ్యాగును అపహరించుకుపోయిన ఐదుగురుగా గుర్తించారు. రామాలయం సమీపంలో ఉండే దత్తి నవీన్ అలియాస్ దత్తు, ఏలూరు పట్టణం జేవీఆర్‌నగర్‌కు చెందిన కోణాల రవితేజ, అనపర్తి మండలం పొలమూరు గ్రామానికి చెందిన నల్లమిల్లి ఆదిత్యరెడ్డి, ఏలూరు పట్టణం ఫిరంగుల దిబ్బ ప్రాంతానికి చెందిన దండురి సాయిరాజు, ఏలూరు పట్టణం జేవీఆర్‌నగర్‌కు చెందిన నడుపూరు కల్యాణ్‌ను అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.54వేల నగదు, 2మోటారు వాహనాలు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్‌ఐ పేర్కొన్నారు. నిందితులకు గతంలో నేర చరిత్ర ఉందని, వారిని అనపర్తి జేఎఫ్‌సీఎం ముందు హాజరుపర్చనున్నట్టు తెలిపారు. చోరీ కేసు ఛేదించిన ఎస్‌ఐ, హెచ్‌సీ సత్యకుమార్, పీసీలు వీరేంద్ర, విజయ్‌లను డీఎస్పీ బి.రఘువీర్, సీఐ పి.దొరరాజు అభినందించారు.

'ఎస్కేవీటీ'కి పీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ బదిలీ

కాకినాడ రూరల్, మే 7 (ఆంధ్రజ్యోతి): కాకినాడ పీఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బీవీ తిరుపాణ్యంను రాజమహేంద్రవరం ఎస్కేవీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు బదిలీ చేస్తూ బుధవారం సాయంత్రం మంగళగిరిలోని కళాశాల విద్య డైరెక్టర్ నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. ఆయన కళాశాలలో ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి నిధులను దుర్వినియోగం చేశారని, అంతేకాకుండా ప్రిన్సిపాల్ అనాలోచిత నిర్ణయాల వల్ల కళాశాల రావాల్సిన న్యాక్ ఏ గ్రేడ్ బీ++ కు పడిపోవడం, ఫీజులకు సంబంధించిన నగదును సమయానికి కళాశాల బ్యాంకు ఖాతాలో జమచేయక సోవడం వంటి పలు ఆరోపణలు ఉన్నాయి. అతనిపై ఆర్జేడీ స్థాయి అధికారులు గతేడాది నవంబరులోనూ, అదేవిధంగా ఫిబ్రవరిలోనూ విచారణచేపట్టారు. వీటితో పాటుగా కళాశాల పూర్వపు అధ్యాపకులు అతనిపై పలు అవినీతి ఆరోపణలుచేస్తూ విద్యాశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. అలాగే కమిషనర్ స్థాయి అధికారికి అతని పనితీరు నచ్చక గతంలో చోడవరం డిగ్రీ కళాశాలకు బదిలీ చేశారు. దీంతో ఆయన కోర్టును ఆశ్రయించి మళ్లీ ఇదే కళాశాల ప్రిన్సిపాల్‌గా కొనసాగారు. వీటన్నింటినీ పరిగణనలోనికి తీసుకుని తిరుపాణ్యంను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, కాకినాడ జిల్లా కలెక్టర్ సగిలి షాన్‌మోహన్, ఆర్జేడీ పి.కళావతి, ఇటీవల రాజమహేంద్రవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.రామచంద్రరావు, విజయవాడలోని ఎస్ఆర్ఆర్, సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.భాగ్యలక్ష్మి ఇచ్చిన విచారణ నివేదికల ఆధారంగా కూడా తిరుపాణ్యంను బదిలీ చేసినట్టు సమాచారం.

అక్రమంగా తరలిస్తున్న 347 తాబేళ్ల పట్టివేత

మోతుగూడెం, మే 7 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా తరలిస్తున్న 347 తాబేళ్లను అటవీ అధికారులు పట్టుకున్నారు. అక్కవరం రేంజ్ అటవీ క్షేత్రాధికారి గవిరెడ్డి వెంకటనానాజీ తెలిపిన వివరాల ప్రకారం.. చింతూరు అటవీ డివిజన్ లక్కవరం రేంజీ పరిధిలోని తులసిపాక గ్రామ శివారు ప్రాంతంలోని సోకిలేరు బ్రిడ్జి వద్ద బుధవారం అమలాపురం నుంచి ఒడిశా రాష్ట్రానికి ఆటోలో తరలిస్తున్న పన్నెండు బస్తాల్లోని 347 తాబేళ్లను అధికారులు పట్టుకున్నారు. తాబేళ్ల ఆటోను స్వాధీనం చేసుకుని కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం ఏరుపల్లి గ్రామంలో రంగోలి పోడి విక్రేత నెల్లూరి శ్రీనును అరెస్టు చేశారు. స్వాధీనం చేసుకున్న 347 తాబేళ్లలో 65 చనిపోయాయి. వాటిని చెక్‌పోస్టు సమీపంలోని అటవీ ప్రాంతంలో దహనం చేశారు. బతికున్న తాబేళ్లను చింతూరు శబరి నదిలో విడిచిపెట్టినట్లు పేర్కొన్నారు. దాడిలో ఎఫ్ఎస్‌వో విజయ్‌కుమార్, ఎఫ్‌బీవోలు సరిత, కుమారి, హెల్పర్లు పాల్గొన్నారు.


తాబేళ్లను స్వాధీనం చేసుకున్న అధికారులు

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

FINANCE

గవర్నమెంట్ రిటైర్డ్ పెన్షనర్సుకు (కేంద్ర/రాష్ట్ర), ప్రభుత్వ ఉద్యోగస్తులకు (కేంద్ర / రాష్ట్ర) సులభ వాయిదాల పద్ధతిలో వెంటనే ఫైనాన్స్ చేయబడును. వెంకటేశ్వర ఫైనాన్స్.
Govt. Reg.No.176/2019. Cell: 9550648668
AJD:207833

4 Lines CLASSIFIED Rs.230/- Only

రాజమండ్రి : శ్యామల | పెద్దాపురం: వీరభద్ర
కాకినాడ : తిరుమల | తాటిపాక : శ్రీనివాస
కాకినాడ : ఆనంద్‌సినిమాస్ | కొత్తపేట : సత్యచంద్ర
అమలాపురం : శేఖర్ కాంప్లెక్స్ | రావులపాలెం : పద్మశ్రీ
మండపేట : రాజరత్నకాంప్లెక్స్ | జగ్గంపేట : నాగేశ్వర
పిఠాపురం : సత్య | మలికిపురం : వెంకటనారాయణ



WALK - IN - INTERVIEW

ఆంధ్రజ్యోతి దినపత్రికలో పనిచేయుటకు నిరుద్యోగ యువకులకోసం ఈ క్రింది ఉద్యోగ అవకాశాలు కలవు. కాబట్టి అర్హత కలవారు ఇంటర్వ్యూకు హాజరుకాగలరు.

ఆంధ్రజ్యోతి

డివిజన్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ (SR)

మండపేట

అభ్యర్థి తన డివిజన్ పరిధిలోని ఏజెంట్లను, సేల్స్ టీమ్స్‌ను కో-ఆర్డినేషన్ చేస్తూ మంచి రిజల్ట్ వచ్చేవిధంగా పని చేయవలసి ఉంటుంది. అభ్యర్థి కనీస అర్హత ఇంటర్ మరియు సేల్స్ రంగంపై ఆసక్తి కలిగి ఉండవలెను. అర్హత, అనుభవాన్ని బట్టి వేతనం నిర్ణయించబడును.
పై అర్హతలు గల అభ్యర్థులు, ఇంటర్వ్యూకు హాజరుకాగలరు.

ఇంటర్వ్యూ తేది: 09-5-2025 ఉ॥ 10:00 నుండి మ॥ 2 గంటలు వరకు

స్థలము : ఆంధ్రజ్యోతి కార్యాలయం
ఆంధ్రజ్యోతి బిల్డింగ్, దివాన్‌చెరువు టు వెలుగుబంద రోడ్డు, పాలచర్ల (గ్రామం), రాజానగరం (మం) రాజమండ్రి

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11247
బ్రాంచి మేనేజర్ : 99854 11241



రాష్ట్ర జైళ్ల శాఖ డీజీ అంజనీకుమార్‌కు మొక్కను అందజేస్తున్న పల్ల వెంకన్న నర్సరీ రైతులు

పర్యావరణ పరిరక్షణకు నర్సరీలు దోహదం

● జైళ్ల శాఖ డీజీ అంజనీకుమార్

కడియం, మే 7(ఆంధ్రజ్యోతి): కడియం నర్సరీలు పర్యావరణ పరిరక్షణకు, ఆకుపచ్చని శోభకు, దేశానికే వరాలని ఆంధ్రప్రదేశ్ జైళ్ళ శాఖ డీజీ అంజనీకుమార్ అన్నారు. బుధవారం ఆయన కడియపులంక పల్ల వెంకన్న నర్సరీని సందర్శించారు. రైతులు పల్ల సత్యనారాయణ, సుబ్రహ్మణ్యం, గణపతి, వెంకటేష్, వినయ్‌లు డీజీ అంజనీకుమార్‌ను స్వాగతించారు. నర్సరీలో ఉండే వివిధరకాల మొక్కలు, అధునాతన పద్ధతులు, మొక్కలు పెరిగేతీరు వంటి విషయాలను వివరించారు. పచ్చని వాతావరణం ఉంటే సమాజం కూడా ప్రశాంతంగా ఉంటుందని డీజీ అంజనీకుమార్ తెలిపారు. జైళ్ళలో ఉన్న ఖాళీప్రదేశాన్ని బట్టి మొక్కలు పెంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కోస్తా రీజియన్ జైళ్ల శాఖ డీఐజీ ఎం.ఆర్.రవికిరణ్, రాజమహేంద్రవరం సెంట్రల్‌జైల్ సూపరింటెండెంట్ ఎస్.రాహుల్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఎం.రాజకుమార్, ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు ఉన్నారు.

గిరిజన పాఠశాల విద్యార్థిని గంగోత్రికి కలెక్టర్ అభినందన



గంగోత్రికి సర్టిఫికెట్, అవార్డు అందజేస్తున్న మంత్రి సంధ్యారాణి

రాజమహేంద్రవరంరూరల్, మే 7(ఆంధ్రజ్యోతి): రూరల్ మండలం బొమ్మూరులోగల గిరిజన పాఠశాల విద్యార్థిని ఎస్.గంగోత్రి ఇటీవల 10వ తరగతి ఫలితాల్లో 540 మార్కులు సాధించి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలవడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ప్రశాంతి అన్నారు. వసతిగృహంలో చదువుకుంటూ అందుబాటులో వున్న వనరులను సద్వినియోగం చేసుకొని, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంతో చక్కటి ఫలితాలు సాధించి పలువురికి ఆదర్శంగా నిలచారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన ఎస్సీఎస్టీ విద్యార్థులను రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖా మంత్రి గుమ్మడి సంధ్యారాణి, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి ఎస్ఎస్ నాయక్, డైరెక్టర్ ఎస్.భార్గవి చేతుల మీదుగా జరిగిన కార్యక్రమంలో గంగోత్రికి అవార్డ్, ప్రసంశాపత్రం అందజేశారు. జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎన్.జ్యోతి, పాఠశాల ప్రిన్సిపల్ ఇందిర గంగోత్రిని అభినందించారు.

అల్లూరి స్ఫూర్తితో ముందుకు సాగాలి

● విప్లవ వీరుడు అల్లూరికి నివాళి



అల్లూరి విగ్రహానికి నివాళులర్పిస్తున్న భారత వికాస్ పరిషత్ , కడియంలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో..

రాజమహేంద్రవరం సిటీ, మే 7(ఆంధ్రజ్యోతి): మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో నేటి యువత ముందుకు సాగాలని భారత్ వికాస్ పరిషత్ సంఘం ప్రతినిధులు ధూళిపాళ పురుషోత్తమశాస్త్రి, పీవీఎస్ కృష్ణారావులు పిలుపునిచ్చారు. గణేష్‌చౌక్‌లో అల్లూరి సీతారామరాజు వర్ధంతి కార్యక్రమంలో వారు పాల్గొని అల్లూరి విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. తాడోజు సాయికృష్ణ, నా రాయణ, వేలూరి సత్యనారాయణ,గణేష్, రత్నాంబ, స్వామినాదన్, కె.శ్రీనివాసరావు, నరేష్ పాల్గొన్నారు.

● రాజమహేంద్రవరం గోదావరి బండ్ రోడ్డులో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి పూలమాలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దేశిరెడ్డి బలరామనాయుడు, అల్లూరి సేనాసమితి సభ్యులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం అర్బన్: కేంద్ర ప్రభుత్వం ఆదివాసీలపై మావోయిస్టుల పేరుతో చేస్తున్న దాడులను ఆపాలని, కాగర్‌ను ఎత్తివేసి మావోయిస్టులతో చర్చలు జరపాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమాక్రసీ పార్టీ రాజమహేంద్రవరం నగర కార్యదర్శి ఎస్.కిరణ్‌కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా సీపీఐ ఎంఎల్ న్యూడెమాక్రసీ పార్టీ ఆధ్వర్యంలో గోదావరిగట్టున ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు భాను ప్రసాద్, దినేష్, సతీష్ పాల్గొన్నారు.

రాజమహేంద్రవరంకల్చరల్: విప్లవ జ్యోతి, స్వాతంత్ర్య సమరయోధుడు, అల్లూరి సీతారామరాజు 101 వర్ధంతిని పురస్కరించుకుని, భారత్ వికాస్ పరిషత్ రాజమండ్రిశాఖ, టంగుటూరి ప్రకాశంశాఖ సంయుక్తంగా బుధవారం ఉదయం గణేష్‌చౌక్‌లో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలువేసి పాలాభిషేకంచేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ధూళిపాళ పురుషోత్తమ శాస్త్రి, పీవీఎస్ కృష్ణారావు, కె.శ్రీనివాసరావు,తాడోజు సాయికృష్ణ, నారాయణ, వేలూరి సత్యనారాయణ,గణేష్, రత్నాంబ, స్వామినాథన్, నరేష్ పాల్గొన్నారు.

కోరుకొండ: మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల అల్లూరి విగ్రహానికి సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాజమహేంద్రవరం డివిజన్ కార్యదర్శి పల్లా వెంకట నాయుడు, డివిజన్ నాయకుడు జగన్నాథం, నాగన్న, వెంకన్న, దాసరి వెంకన్న నివాళులర్పించారు.

కడియం: కడియంలో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహంవద్ద భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ), రైసుమిల్లు జట్టు కార్మికసంఘం ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతి కార్యక్రమం జరిగింది. అల్లూరి విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. భారత కార్మికసంఘాల జిల్లా కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు, దూలం వీర వెంకట సత్యనారాయణ, అల్లం వేంకటేశ్వర్లు, దూలం నాగేష్, తిరుమలరాజు, నాగేశ్వరరావు, అన్నందేవుల సూర్యనారాయణ పాల్గొన్నారు.

●అల్లూరి ఆశయాలు నేటి యువతకు ఆదర్శమని చెళ్ళపిళ్ళ కళాసేవాసమితి అధ్యక్షులు అడపా సుబ్రహ్మణ్యం, బీజేపీ మండల అధ్యక్షులు బొర్సు సుబ్రహ్మణ్యం, భగత్‌సింగ్ సేవాసమితి అధ్యక్షులు తమ్మిశెట్టి ప్రసాద్‌లు తెలిపారు. రైతు నాయకులు గారపాటి తాతబ్బాయి, బోణం సత్యనారాయణ, బొర్రా రామకృష్ణ, చిక్కాల శ్రీను, దాసరి ముత్యం, బరగట్ల సత్యనారాయణ, చల్లా అంజి,కామేశ్వరరావు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ కుటుంబానికి సాయం అందజేత

దివాన్‌చెరువు, మే7 (ఆంధ్రజ్యోతి): గుండెజబ్బుతో ఇటీవల మృతి చెందిన దివాన్‌చెరువుకు చెందిన ఆటోడ్రైవర్ దొడ్డి శివప్రసాద్ కుటుంబానికి స్థానిక కెనరా బ్యాంకు మేనేజర్ డిల్లీరావు రూ.10వేలు ఆర్థిక సహాయంను బుధవారం అందజేశారు. ఈ విషయాన్ని స్థానిక శ్రీలక్ష్మీగణపతి ఆటో యూనియన్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాసరావు తెలిపారు. మేనేజర్ డిల్లీరావుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఆరుగురికి గ్రేడ్-5 కార్యదర్శులుగా పదోన్నతి

కడియం, మే 7(ఆంధ్రజ్యోతి): కడియం మండలంలో ఆరుగురుగ్రేడ్-6 కార్యదర్శులు (డిజిటల్ అసిస్టెంట్లు)కు గ్రేడ్-5 కార్యదర్శులుగా పదోన్నతి లభించింది. మురమండ-1 సచివాలయం నుంచి మర్రి కాశీవిశ్వనాద్, కడియపులంక 1, 2, 3 సచివాలయాల నుంచి దూడల రాఘవ, ఆకుల జగదీష్, గుడాల సుబ్రహ్మణ్యం, వేమగిరి-1 నుంచి కె ప్రతాప్‌రాజు, దుళ్ళ 2 నుంచి చింతా యమున గ్రేడ్-5 కార్యదర్శులుగా పదోన్నతి పొందారు. వీరికి ఈనెల 14వ తేదీన కౌన్సిలింగ్ ద్వారా తూర్పుగోదావరి జిల్లా కేంద్రం కాకినాడలో స్థానాలను కేటాయిస్తారు. పదోన్నతి పొందిన కార్యదర్శులను ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్, ఎంపీడీవో కె రమేష్, ఎంపీడీవో కార్యాలయ ఏవో సుబ్బా రావు, సీనియర్ అసిస్టెంట్ దాసులు అభినందించారు.

ఆర్టీసీ డీఎంకు సమ్మె నోటీసు అందజేత

రాజమహేంద్రవరం అర్బన్, మే 7 (ఆంధ్రజ్యోతి) : కార్మిక హక్కులను హరించే లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే 20వ తేదీన చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మె నేపథ్యంలో బుధవారం సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.పవన్, జిల్లా కార్యదర్శి పూర్ణిమరాజు రాజమహేంద్రవరం ఆర్టీసీ డీఎం షేక్ షబ్నంకు సమ్మె నోటీసు అందజేశారు. కార్మికవర్గం పాల్గొనేలా సమ్మెకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ లేబర్ కోడ్స్ అమల్లోకి వస్తే కార్మికులకు తీరని నష్టం జరుగుతుందన్నారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఆర్టీసీ యాజమాన్యం చెల్లించే కొద్దిపాటి వేతనాలు పూర్తిగా ఇవ్వకుండా కాంట్రాక్టర్లు దోచుకుంటున్నారని, అధికారులు జోక్యం చేసుకోవాలని కోరారు.

బ్రిటీష్ చట్టాలకంటే ప్రమాదకరం ఆపరేషన్ కగార్

● సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు

రాజమహేంద్రవరం అర్బన్, మే 7 (ఆంధ్రజ్యోతి) :మావోయిస్టుల ఏరివేత పేరుతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆపరేషన్ కగార్ బ్రిటీష్ చట్టాలకంటే చాలా ప్రమాదకరమని సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు అన్నారు. బుధవారం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 100వ వర్ధంతి సందర్భంగా రాజమహేంద్రవరం గణేష్‌చౌక్ వద్దనున్న అల్లూరి విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుండ్రపు రాంబాబు, నల్ల రామారావు, సేపేని రమణమ్మ, మహిళా సమైక్య పి.లావణ్య, ఏఐవైఎఫ్ శ్రీనివాస్, త్రిమూర్తులు, తదితరులు పాల్గొన్నారు.

జీరో షాడో డే

రాజమహేంద్రవరంసిటీ, మే 7(ఆంధ్రజ్యోతి): విజ్ఞాన భారతి, ఏపీ కాస్ట్, సంయుక్తంగా నిర్వహిస్తున్న ఖగోళశాస్త్రం అధ్యయనాలలో భాగంగా బుధవారం రాజమహేంద్రవరంలో జీరో షాడోని అభ్యసన చేశారు. స్థానిక మెగా జూనియర్ కాలేజ్ విద్యార్థులు జీరో షాడో డేని అబ్జర్వ్ చేశారు. ఆరో శతాబ్దంలోనే సూర్య సిద్ధాంతం అనే భారతీయ సంస్కృత గ్రంథంలో సూర్యగమనాన్ని సౌర కుటుంబం గురించి వివరించినట్లు ఇంటర్నేషనల్ ఆస్ట్రాయిడ్ సెర్చ్ జాతీయ సహాయ కన్వీనర్ సత్యరేఖ తెలిపారు. మెగా జూనియర్ కళాశాల డైరెక్టర్ గంగాధర్ చౌదరి మాట్లాడుతూ విద్యార్థులచేత ఇలాంటి అనేక కార్యక్రమాలు ప్రయోగపూర్వకంగా చేయిస్తున్నామన్నారు సత్యరేఖ మాట్లాడుతూ ఉదయం 11:59కు జీరో షాడో డేని అబ్జర్వ్ జరిగిందని, సూర్యకిరణాలు జనిత్ పాయింట్ దగ్గర లంబనంగా పడటం వలన రెండునిమాసాల పాటు షాడో అదృశ్యం అవుతుందని ప్రయోగాత్మకంగా వివరించారు. విద్యార్థులందరూ షాడో అబ్జర్వేషన్ జూన్ 21 వరకు కొనసాగించాలన్నారు. జూన్ 21న ఉత్తరార్థ ఖగోళంలో పొడవైన రోజు అని ఇది వేసవి సోలిస్టిస్‌ను సూచిస్తుందన్నారు.



ఖగోళ శాస్త్ర అధ్యయనాలు చేస్తున్న విద్యార్థులు

వైభవంగా వాసవీమాత గ్రామోత్సవం



ధవళేశ్వరంలో అమ్మవారి గ్రామోత్సవ దృశ్యం

ధవళేశ్వరం, మే 7 (ఆంధ్రజ్యోతి): ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి జయంతి ఉత్సవాలు ధవళేశ్వరంలో గత నాలుగురోజులుగా వైభవంగా నిర్వహిస్తున్నారు. బుధవారం అమ్మవారి జయంతి సందర్భంగా వాసవీమాతకు విశేష అభిషేకాలు, కన్నెపిల్లలతో సువాసిని పూజ నిర్వహించారు. ఆలయాన్ని పూలమాలలతో సుందరంగా తీర్చిదిద్దారు. వాసవీమాత రాజకుమారి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయకమిటీ ఆధ్వర్యంలో కాటన్ బ్యారేజ్ సెంటర్‌వద్ద మజ్జిగ వితరణ చేశారు. సాయంత్రం వివిధ రకాల పువ్వులతో సుందరంగా అలంకరించిన రథంపై అమ్మవారి ఉత్సవమూర్తిని ఆశీనులుచేసి ఆర్యవైశ్యు వెంట నడవగా మేళతాళాలు, వి విధ వేష ధారణలతో గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాదాలు వితరణ చేశారు. రాత్రి అమ్మవారికి మహిళా సమాజ ఆధ్వర్యంలో పవళింపు సేవ నిర్వహించారు. వాసవీమాత ట్రస్టు చైర్మన్ గ్రంధి జగన్నాధం, అధ్యక్షుడు కోరుప్రో లు శ్రీనివాస్, కార్యదర్శి అప్పన వెంకటరమణ మూర్తి, సహాయ కార్యదర్శి శీరం దుర్గాప్రసాద్, ట్రెజరర్ ఎలమర్తి రామచంద్రమూర్తి, జాయింట్ ట్రెజరర్ కందుల శ్రీనివాసరావు, యువవైశ్య సం ఘం అధ్యక్ష కార్యదర్శులు కోరుప్రోలు సతీష్, కొత్త నాగగౌరీ శంకర్, వాసవీగీత మహిళా సమా జం అధ్యక్ష కార్యదర్శులు జయవరపు వీరలక్ష్మి, జయవరపు రజని, సభ్యులు పాల్గొన్నారు.

గోకవరం: ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవం శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు గోకవరంలో బుధవారం భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఆర్యవైశ్య కళ్యాణ మండపం ప్రాంగణంలో ఉన్న ఆలయంలో అమ్మ వారికి అర్చకులు శ్రీరామమూర్తి, కృష్ణశర్మలు కంచర్ల అప్పన్న దంపతులచే పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఆర్యవైశ్యసంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల సత్తిబాబు, శ్రీలక్ష్మి దంపతులచే సారె సమర్పించారు. అనంతరం కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంవద్ద నుంచి ర్యాలీ నిర్వహించారు.

రాజానగరం: ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవత శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం రాజానగరంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి పంచ ద్రవ్యాలతో అమ్మవారికి అభిషేకం,అనంతరం కన్యలతో కుంకుమ పూజాకార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భాస్కర్‌నగర్ స్థలాలపై సమగ్ర నివేదిక ఇస్తాం

● కమిషనర్ కేతన్ గార్గ్



భాస్కర్ నగర్‌లో స్థలాల రికార్డులు పరిశీలిస్తున్న కమిషనర్ కేతన్‌గార్గ్

రాజమహేంద్రవరం సిటీ, మే 7(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరంలోని భాస్కర్‌నగర్ సొసైటీ స్థలాల వివాదంపై సమగ్ర నివేధిక ఇస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్ అన్నారు. బుధవార భాస్కర్‌నగర్‌లో వివాదాస్పదంగా ఉన్న స్థ లాలను కమిషనర్ కేతన్‌గార్గ్, డిస్ట్రిక్ట్ రిజిష్టార్, ఆర్డీవో, రెవెన్యూ పోలీస్, టౌన్ ప్లానింగ్ అధికారులతో ఎంక్వైరీ కమిటీ పరిశీలించారు. ఈసందర్భంగా కమిషనర్ కేతన్‌గార్గ్ మాట్లాడుతూ ఈ నెల 6నుంచి 8వ తేదీ వరకు మిగిలిన 24 భవంతులు, 26 స్థలాలకు సంబంధించి డాక్యుమెంట్లు కలెక్ట్ చేస్తున్నారని కమిషనర్ వెల్లడించారు. వీలైనంత త్వరగా దీనిపై సమగ్ర నివేదిక తయారుచేసి కలెక్టర్‌కు అందజేస్తామన్నారు. పుష్కరాల నేపథ్యంలో ప్రధాన రహదారులలో ఎక్కడా రహదారులలో ఆక్రమణలు లేకుండా తొలగిస్తూ ముందుకు వెళుతున్నట్లు కమిషన్ తెలిపారు.

పెళ్లి కుమారుడిగా తంటికొండ వెంకన్న



స్వామివారి పసుపు కొడుతున్న భక్తులు

గోకవరం, మే7(ఆంధ్రజ్యోతి): మండలంలోని తంటికొండ గ్రామంలోఉన్న శ్రీదేవిభూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాలు ఈనెల 8వ తేదీ నుంచి అంగరంగ వైభవంగా జరిపేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉత్సవాల్లో భాగంగా బుధవారం దేవస్థానంపై పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగాయి. ఉదయం 8గంటలకు విశ్వక్సేనపూజ, పుణ్యాహవచన, స్వామి,అమ్మవారికి విశేష అభిషేకం, 9.05కు పందిరిరాట ముహూర్తం, పసుపాయి, స్వామి, అమ్మవారిని పెండ్లి కుమారుడు, పెండ్లి కుమార్తెను చేయటం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు దేవస్థానం మాజీచైర్మన్ బదిరెడ్డి అచ్చన్నదొర, సువర్ణతులసి దంపతులు తాంబూలాలు ఇచ్చారు. అనంతరం సాయంత్రం ధ్వజారోహణ. అంకురార్పణ, విశేష హోమం జరిగాయి.

ఆర్‌ఎస్‌కే కేంద్రాల తనిఖీ

●అధికారుల పనితీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం



ఆర్‌ఎస్‌కేలో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

బిక్కవోలు, మే 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని పందలపాక, కొంకుదురు గ్రామాల్లోని రైతు సేవాకేంద్రాలను బుధవారం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తనిఖీ చేశారు. టార్గెట్లు లేవంటూ ధాన్యం కొనుగోలు చేయకుండా రైతులను వెనక్కు పంపుతుండడంతో ఆయన అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈసంద్భంగా ఆయన మాట్లాడుతూ తాను జిల్లా స్థాయిలో అధికారులను ఒప్పించి మండలంలో ధాన్యం కొనుగోలుకు టార్గెట్లు పెంచే లా కృషిచేసినా వ్యవసాయాధికారులు సహకరించకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పందలపాక రైతు సేవాకేంద్రంలో 500 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉన్నా కేవలం వంద మెట్రిక్ టన్నులకే అప్‌లోడ్ చేశారని, కొంకుదురులో 1900 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాల్సి వుండగా 400 మెట్రిక్ టన్నులు మాత్రమే అప్‌లోడ్ చేశారని దీంతో మిగిలిన రైతుల వద్ద ధాన్యం ఎవరు కొనుగోలు చేస్తారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈవిషయమై ఆయన జాయింట్ కలెక్టర్‌తో మా ట్లాడి మండలంలో 10వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉందని దీని కొనుగోలుకు ఆర్‌ఎస్‌కేలకు ఇండెంట్లు పెంచాలని కోరగా ఆయన సానుకూలత వ్యక్తం చేశారన్నారు. దీనిపై ఆయన మండల వ్యవసాయాధికారితో ఫోన్‌లో మాట్లాడు తూ మండలంలో ఆర్‌ఎస్‌కేలకు అవసరమైన ఇండెంట్లను అధికారులకు సమర్పించి రైతులవద్ద మిగిలివున్న ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన హెచ్చరించారు. ఈయన వెంట కూటమి నేతలు కొవ్వూరి వేణుగోపాలరెడ్డి, పడాల చిన బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

సీతానగరం, మే 7(ఆంధ్రజ్యోతి): సీతానగరం మండలం వెదుళ్ళపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని రాజంపేట వద్ద పేకాటాడుతున్న 7గురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు సీతానగరం ఎస్ఐ డి.రామ్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు రాజంపేట వద్ద పేకాడుతున్న సమాచారంతో తన సిబ్బందితో దాడి చేసి ఏడుగురిని అరెస్ట్‌చేసి కోర్టులో హాజరు పర్చనున్నట్లు ఆయన తెలిపారు. వారి నుంచి రూ.8.270లు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు

సత్యవాణి విరచిత పుస్కకావిష్కరణ

రాజమహేంద్రవరంకల్చరల్ మే7(ఆంధ్రజ్యోతి): ఈనెల 15 నుంచి 26వరకు సరస్వతీ నది పుష్కరాలు జరుగనున్న నేపథ్యంలో చల్లా సత్యవాణి రచించిన సరస్వతీ నది పుష్కర క్షేత్రదర్శిని పుస్తకావిష్కరణసభ శ్రీ జ్ఞాన సరస్వతీ ఆలయ ప్రాంగణంలో బుధవారం నిర్వహించారు. ఈ పుస్తకాన్ని శ్రీజ్ఞాన సరస్వతి ఆలయ వ్యవస్థాపకుడు తోట సుబ్బారావు ఆవిష్కరించగా, విశ్వనాథ గోపాలకృష్ణశాస్త్రి గౌరవాధ్యక్షుడిగా పాల్గొంటూ రచయిత సత్యవాణి గూగుల్ లో లభించే విశేషాలను క్రోడీకరించి పుస్తకం రచిం చి ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. టికెవిశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ సత్యవాణి తమ రాజమహేంద్రి మహిళా కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేశారని గుర్తు చేశారు. సత్యవాణి మాట్లాడుతూ సుబ్రహ్మణ్య, విశ్వనాధ గోపాలకృష్ణ ప్రోత్సాహం మరువలేనిదని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

బలభద్రపురం అభివృద్ధికి కృషి చేస్తాం



ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డికి లెటర్ ఇస్తున్నగ్రాసిం సిబ్బంది

బిక్కవోలు, మే 7(ఆంధ్రజ్యోతి): బలభద్రపురంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలంటూ పంచాయతీ ప్రతిపాదించిన పనులను త్వరలోనే చేపడతామంటూ అంగీకార పత్రాన్ని బుధవారం గ్రాసిం ఇండస్ట్రీస్ హెచ్ ఆర్ విజయకార్తీక్ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి అందజేశారు. కంపెనీ సీఎస్ఆర్ నిధులు రూ.40లక్షల పనులకు వ్యయం చేయనున్నట్లు హెచ్‌ఆర్ తెలిపారు

జనసైనికుల శ్రమదానం

ధవళేశ్వరం, మే 7 (ఆంధ్రజ్యోతి): ఇసుక లారీల నుంచి జారిపడుతున్న ఇసుక కాటన్ బ్యారేజ్ సెంటర్ వద్ద మేటలు వేస్తూ ఉండటంతో పలువురు ద్విచక్రవాహనదారులు జారిపడి గాయాలు పాలవుతున్నారు. దీంతో ఆ ప్రాంతంలో మేటలు వేసిన ఇసుకను జనసేన నాయకుడుయడ్ల మహేష్ ఆధ్వర్యంలో జనసైనికులు బుధవారం ఉదయం శ్రమదానంతో తొలగించారు.

నేడు దొడ్డిగుంటలో మూలారెడ్డి విగ్రహావిష్కరణ

● పనులను పరిశీలించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

రంగంపేట, మే 7 (ఆంధ్రజ్యోతి): అనపర్తి మాజీ ఎమ్మెల్యే, దివంగత నల్లమిల్లి మూలారెడ్డి జయంతి సందర్భంగా గురువారం రంగంపేట మండలం దొడ్డిగుంట గ్రామంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. గురువారం మధ్యాహ్నం 3గంటలకు మూలారెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమం జరుగుతుందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం విగ్రహావిష్కరణ పనులను పరిశీలించి, మండల ఎన్డీయే నాయకులతో చర్చించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ, బీజేపీ రాష్ట్ర నాయకులు, ఉమ్మడి జిల్లా నాయకులు, నాలుగు మండలాల నాయకులు, అభిమానులు వస్తున్నందున ఏర్పాట్లును చేస్తున్నారు టీడీపీ జిల్లా ప్రధానకార్యదర్శి ఆళ్ళ గోవిందు, కూటమి నాయకులు సత్తి దేవానంద రెడ్డి, ఎలుగుబంటి సత్తిబాబు, మోదుకూరి గోపాలకృష్ణ, ఉద్దండ్రావు శ్రీను, కొండేపూడి నాని, వెలమర్తి సుధాకర్, ధర్మరాజు,పోతుల చిన్ని కాపు గ్రామ ఎన్డీయే నాయకులు పాల్గొన్నారు.

రామవరం ఉప సర్పంచ్‌పై అవిశ్వాస తీర్మానం



రామవరం ఉప సర్పంచ్‌పై జరిగిన అవిశ్వాస తీర్మాన ప్రతిని ఆర్డీవోకు అందజేస్తున్న వార్డు మెంబర్లు

అనపర్తి, మే 7 (ఆంధ్రజ్యోతి): అనపర్తి మండలం రామవరంలో పంచాయతీ ఉప స ర్పంచ్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి (వైసీపీ)పై బుధవారం జరిగిన సమావేశంలో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడంతో సభ్యులు ఆమోదించారు. పంచాయతీకి 14 మంది వార్డు సభ్యులు ఉండగా ఎన్నికల సమయంలో ఉప సర్పంచ్‌గా సబ్బెళ్ళ కృష్ణారెడ్డిని ఎన్నుకున్నారు. ఇటీవల ఒక వార్డు సభ్యుడు తన పదవికి రాజీనామా చేయడంతో సభ్యుల సంఖ్య 13కు తగ్గింది. బుధవారం జరిగిన సమావేశంలో సర్పంచ్ సహా తొమ్మిది మంది సభ్యులు అవిశ్వాస తీర్మానంపై సంతకాలు చేశారు. అనంతరం వార్డు సభ్యుల సంతకాలతో కూడిన అవిశ్వాస తీర్మాన ప్రతిని రాజమహేంద్రవరం ఆర్డీవో కార్యాలయంలో అం దజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

సత్యనారాయణను కలిసిన మార్గాని



రాజ్యసభ సభ్యులు పాకాకు మొక్కను అందజేస్తున్న మార్గాని

కడియం, మే 7(ఆంధ్రజ్యోతి): రాష్ట్రం నుంచి రాజ్యసభకు కూటమి అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నికైన బీజేపీ సీనియర్ నాయకుడు, క్రమశిక్షణాసంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాకా సత్యనారాయణను భీమవరంలో ఆయన నివాసంలో కడియపులంకకు చెందిన నర్సరీ రైతు, టీడీపీ రాష్ట్ర రైతు ఉపాధ్యక్షుడు మార్గాని సత్యనారాయణ మర్యాద పూర్వకంగా కలిశారు. మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కడియపులంక నర్సరీల సందర్శనకు రావాలని పాకాను, మార్గాని ఆహ్వానించడంతో త్వరలో వస్తామని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సీతానగరం, మే 7 (ఆంధ్రజ్యోతి): సీతానగర ం మండలం కాటవరం, జాలిమూడి గ్రామాలకు గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు రాజమహేంద్రవరం రూరల్ ఏపీఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జీపీబీ నటరాజన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 33/11 కెవీ కాటవరం సబ్‌స్టేషన్ నుంచి కొత్తగా 11కెవీ కాటవరం ఫీడర్‌లైన్ పనుల కారణంగా విద్యుత్ సరఫరాను నిలివేస్తున్నామని తెలిపారు దీనితో కాటవరం, జాలిమూడి గ్రామాలకు గురువారం ఉదయం నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 2గంటల నుంచి సా యంత్రం 5 గంటల వరకు సరఫరా నిలిపివేస్తామన్నారు.

గౌతమీ గ్రంథాలయాన్ని సందర్శించిన చైర్మన్

రాజమహేంద్రవరం కల్చరల్ మే7 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు స్థానిక గౌతమీ గ్రంథాలయాన్ని బుధవారం సందర్శించారు. ముందుగా గ్రంథాలయ ప్రాంగణంలో గల సరస్వతీదేవి విగ్రహానికి పూలమాల వేసి, ప్రాచీన పుస్తక సంపద, అరుదైన తామ్ర శాసనాలు, తాళపత్రాలు గల పరిశోధనా విభాగాన్ని, ఇతర విభాగాలను సందర్శించారు. గ్రంథాలయంలోని పాఠకులతో ముచ్చటించారు. అధునాతన సదుపాయాలతో చదువరులకు ఉపయోగకరంగా ఉన్న గౌతమీ గ్రంథాలయాన్ని సందర్శించడం, చాలా ఆనందాన్నిచ్చిందని ప్రశంసించారు. జిల్లా గ్రంథాలయ సెక్రటరీ వీఎల్ఎస్ఎస్‌వీ ప్రసాద్, విశ్రాంత గ్రంథాలయ సెక్రటరీ మారిశెట్టి సత్యనారాయణ, గ్రంథాలయ అధికారిణి జిశ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో ప్రతిభావంతులకు సత్కారం



రాజమహేంద్రవరంలో కలెక్టర్ నుంచి జ్ఞాపిక అందుకుంటున్న లక్ష్మీప్రియాంకర్

రంగంపేట, మే 7 (ఆంధ్రజ్యోతి): పది ఫలితాల్లో ప్రథమ, ద్వితీయస్థానం సాధించిన విద్యార్థులకు కలెక్టర్ పి.ప్రశాంతి సత్కరించారు. టెన్త్ ఫలితాల్లో రంగంపేట మండల స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఇద్దరు విద్యార్థులను కలెక్టర్ పి.ప్రశాంతి ఘనంగా సత్కరించి అభినందించారు. రాజమహేంద్రవరంలో మంగళవారంరాత్రి జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లాస్థాయి అభినందన సభలో రంగంపేట మండల స్థాయిలో 583 మార్కులతో ప్రథమస్థానంలో నిలిచిన వడిశలేరు హైస్కూల్ విద్యార్థి ఆత్కూరి లక్ష్మీప్రియాంకర్, 581 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచిన కోశెట్టి శ్యామ్‌కుమార్‌లను కలెక్టర్ ప్రశాంతి శాలువకప్పి, జ్ఞాపికలిచ్చి ఘనంగా సత్కరించి,అభినందించారు. జిల్లా విద్యాశాఖాధికారి వాసుదేవరావు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు దాట్ల అరుణ, వెలిగట్ల పార్థసారధిలు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల కృషిని ప్రశంసించారు.

RAJAMAHENDRAVARAM URBAN DEVELOPMENT AUTHORITY (RUDA)
(1st Floor, Old Council Hall, RMC Compound, Rajamahendravaram – 533101)

NOTICE

(INVITATION TO FILE EXPRESSION OF INTEREST)

INVITATION IS HEREBY EXTENDED FOR EXPRESSION OF INTEREST (EOI) TO FARMERS/ PATTADARS/ LAND OWNERS OF PRIVATE LANDS TO VOLUNTARILY PARTICIPATE IN LAND POOLING SCHEMES OF RUDA TO ENSURE PLANNED DEVELOPMENT OF THE RAJAMAHENDRAVARAM URBAN DEVELOPMENT AUTHORITY.

The private land owners/ pattadars/ farmers of lands located in the jurisdiction of RUDA are requested to come forward and apply to the Vice-Chairperson, RUDA either individually or in groups with clear details of extent of land, survey numbers and location, suitable for the development of Residential layouts / Health Hubs / Tourism projects. On receipt of such applications, RUDA would examine the same for feasibility/viability for taking up projects under the Land Pooling Scheme. The lands should have clear title and be free from encumbrance in any form.

For updates, please visit the portal https://ruda.ap.gov.in/ or contact the chief Planning Officer, O/o RUDA , Rajamahendravaram.

Sd/- Vice-Chairperson,
RUDA, Rajamahendravaram



రాజమహేంద్రవరం ఉష్ణోగ్రతలు
గరిష్ఠం : 34.0 (బుధవారం)
కనిష్ఠం : 26.0

జయహో..

- ఆపరేషన్ సిందూర్‌కు హర్షామోదాలు
- ఉమ్మడి జిల్లాలో పలుచోట్ల మాక్ డ్రిల్



తెల్లారేసరికి సంచలన వార్త.. ఆపరేషన్ సిందూర్. పహల్గాం ఉగ్రదాడితో వేదనతో ఉన్న ప్రజలకు ఉపశమనం కలిగించే సమాచారం. పాక్ ఉగ్ర చర్యలకు దెబ్బకుదెబ్బ తీసిన అద్భుతమైన సందర్భాన్ని ప్రతి ఒక్కరూ స్వాగతించారు. ఉగ్రవాద మూకలతోపాటు తెర వెనుక పాకిస్థాన్ కుట్రలకూ దీంతో చెక్ పెట్టినట్టు అయిందని పలువురు వ్యాఖ్యానించారు. అలాగే బుధవారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో అనేకచోట్ల మాక్ డ్రిల్ నిర్వహించారు. యుద్ధ పరిస్థితులొస్తే ఎలా రక్షణ పొందాలో కొన్నిచోట్ల ఈ మాక్ డ్రిల్ ద్వారా అవగాహన కూడా కల్పించారు. ప్రజలెంతో ఉద్వేగంతో ఆపరేషన్ సిందూర్‌ను స్వాగతిస్తే.. అసలు సైన్యంలో పనిచేసిన యోధుల స్పందన ఎలా ఉందో తెలుసుకోవడం మరింత ఆసక్తికరం.. వారి మాటల్లోనే విందామా మరి..!

మనతో పోల్చుకోడానికి పాక్ సరిపోదు..



ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, నేవీ.. ఏ దళం విషయంలో మనతో పోల్చుకోడానికి పాకిస్థాన్ సరిపోదు. మన వాయుసేనది ప్రపంచంలోనే 3వ స్థానం. 1971లో పాకిస్థాన్‌తో యుద్ధం సమయంలో నేను విధుల్లోనే ఉన్నాను. 1962, 1965లో మన వద్ద సరైన ఎయిర్‌క్రాఫ్టులు లేవు. కానీ 1971 వచ్చేసరికి సామర్థ్యం బాగా పెరిగింది. కాన్పూర్‌లోని నెం.7 వాయుసేన ఆస్పత్రిలో నా డ్యూటీ. రోజూ రైల్వే స్టేషనుకు వెళ్లి గాయాలతో ప్రత్యేక రైళ్లలో వచ్చే యుద్ధ వీరులను ఆస్పత్రికి తరలించడం నా విధి. ప్రతి రోజూ 20-40మంది వచ్చేవాళ్లు. డిఫెన్స్ యూనిఫాంలో కనబడితే జనం దేవుడిలా చూసేవారు. ఆస్పత్రికి పెద్దఎత్తున పండ్లు పంపించేవారు. ఎంత మొత్తంలో అంటే.. మా స్టోర్ అంతా వాటితో నిండిపోవడంతో ఎవరూ పండ్లు తీసుకురావద్దని నేనే పత్రికా ప్రకటన ఇచ్చాను. దక్షిణాదిన డిఫెన్స్ వాళ్లతో ఎటాచ్‌మెంట్ తక్కువగా ఉంటుంది. కానీ నార్త్‌లో ఎక్కువ.

- స్టీవెన్‌సన్ కొంకి, విశ్రాంత సీనియర్ ఎన్‌సీవో, భారత వాయుసేన

● స్టీవెన్‌సన్ 1970లో కాన్పూర్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో సర్వీసులో చేరారు. తర్వాత ఏడాదికే పాక్‌తో ప్రత్యక్ష యుద్ధం వచ్చింది. అప్పుడు స్టీవెన్‌ని కాన్పూర్ ఎయిర్ ఫోర్స్ ఆస్పత్రిలో విధులు అప్పగించారు. 1985లో స్వచ్ఛంద ఉద్యోగ విరమణ పొందారు. తర్వాత ప్రైవేటు సంస్థల్లో పనిచేసి.. ప్రస్తుతం న్యాయవాదిగా రాజమండ్రిలో ప్రాక్టీస్ చేస్తున్నారు.


'సిందూర్' మంచి నిర్ణయం



నేను భారత్-పాకిస్థాన్ బోర్డర్‌లో బీఎస్ఎఫ్ సిపాయిగా సుమారు 50 ఏళ్లకిపైగా పనిచేశా. 2021 డిసెంబర్లో రిటైర్డ్ అయ్యాను. అలాగే టెక్నికల్‌గా బాంబుల తయారీ వ్యవస్థలోనూ పనిచేశాను. అమృత్‌సర్ ప్రాంతంలో పనిచేసిన అనుభవం ఉంది. యుద్ధం చేయాలని మాకు ఉండేది. అప్పట్లో మన దేశం శాంతిని కోరుకోవడంతో ఆ పరిస్థితి రాలేదు. యుద్ధం అంటే ఏ దేశానికైనా ఎంతో కొంత నష్టం జరుగుతుంది. అయితే ఇవాళ ప్రధాని నరేంద్ర మోదీ ఆపరేషన్ సిందూర్‌తో మంచి నిర్ణయం తీసుకున్నారు. ఇది ఎప్పుడో చేయాల్సిన పని. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇలాంటి తెగింపు ప్రదర్శించలేదు. ఈ యుద్ధంలో పాల్గొనాలని ఉంది. ప్రభుత్వం అవకాశం కల్పిస్తే మా సత్తా చూపుతాం. ఇది శాంపిల్ మాత్రమే. వాస్తవానికి ఈనెల 10, 11 తేదీల్లో యుద్ధం జరుగుతుందనుకున్నాం. అయితే ముందస్తుగా పాక్ సైన్యం కదలికలు గుర్తించి ఆపరేషన్ సిందూర్ ప్రారంభించారు. ప్రస్తుతం పీవోకేలో వంద కిలోమీటర్ల మేర సైన్యం వెళ్లింది. కశ్మీర్ వంటి ప్రాంతంలో యుద్ధం చేసేందుకు భారత్ సైన్యానికి కొంచెం ఇబ్బందే. అయితే యుద్ధం ప్రకటిస్తే ఒకటిన్నర రోజులోనే పాకిస్థాన్ ఉగ్రవాద సైన్యాన్ని తుదముట్టించవచ్చు."

- మాధవరపు వీర వెంకట సత్యనారాయణమూర్తి, గొల్లపాలెం, కాజులూరు మండలం

పాక్‌కి అంత లేదు..



భారత్‌తో యుద్ధానికి దిగేంత ఆయుధ సంపత్తి, ఆర్థిక స్థితి పాకిస్థాన్ వద్ద లేవు. మనపై అక్కసుతో చైనా అటువైపు నిలబడుతోంది. కార్గిల్‌తో కలిపి ఇప్పటికి పాకిస్థాన్‌తో నాలుగుసార్లు ప్రత్యక్ష యుద్ధం జరిగింది. మనదే విజయం. తూర్పు పాకిస్థాన్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో విముక్తికోసం వారి తరఫున 1971లో జరిగిన యుద్ధంలో విజయం సాధించాం. తర్వాత తూర్పు పాకిస్థాన్ బంగ్లాదేశ్‌గా అవతరించింది. దీంతో మనకు కాశ్మీర్ లేకుండా చేయాలని దుశ్చర్యలకు పాల్పడుతూనే ఉన్నారు. కానీ ఇప్పుడు జరిగింది క్షమించరాని తప్పు. పహల్గామ్ ఘటన తర్వాత బుధవారం తెల్లవారుజామున మన దేశం చేసిన ప్రెసిషన్ ఎయిర్ స్ట్రైక్స్ నిజంగా అద్భుతం. 8 ఫిగర్ గ్రిడ్ రిఫరెన్స్‌తో గైడెడ్ మిస్సైల్స్ ఉపయోగించి టార్గెట్‌ని కొట్టగలిగాం. యుద్ధం వచ్చినా ఏడాదిపాటు ఇండియన్ డిఫెన్స్ ఫోర్స్‌కి రేషన్ కొరత ఉండదు. కానీ పాక్ ఆ పరిస్థితుల్లో లేదు. జమ్ము నుంచి పూంచ్ వరకూ 750 కిలోమీటర్ల ఎల్‌వోసీ ఉంది. తర్వాత పూంచ్ నుంచి అంతర్జాతీయ సరిహద్దు గుజరాత్ వరకూ ఉంది. ఇంతమేర యుద్ధ సంపత్తిని మోహరించడం పాక్ తరం కాదు. అసలు పాక్ నుంచి ఒక యుద్ధ విమానం మన వైపుగా టేకాఫ్ అయినా, మిస్సైల్ వస్తున్నా వెంటనే మన రాడార్‌లు కనిపెట్టేస్తాయి. ఆటోమేటిక్‌గా ఇంటర్ సెప్టార్లు వెళ్లి ధ్వంసం చేసేస్తాయి. వాళ్ల క్షిపణుల వేగం కేవలం గంటకు 650 కిలోమీటర్లు, మన దగ్గర ఉన్న బ్రహ్మోస్ వేగం గంటకు 3,450 కిలోమీటర్లు. మన దగ్గర ఉన్న భూతల రాడార్ల పరిధిలోకి కరాచి, రావల్పిండి కూడా వచ్చేస్తాయి. మన క్వాద్రాత్ క్షిపణులు 25 కిలోమీటర్లు, ఆకాశ్ 40కిలోమీటర్ల ఎత్తులో ఉన్న వాటిని కూడా ధ్వంసం చేయగలవు. మన గైడెడ్ మిసైళ్లు వెంటాడి మరీ అంతమొందిస్తాయి. పాక్ అణుబాంబులంటూ భయపెట్టాలని చూస్తోంది. వారి వద్ద అణుబాంబు ఉన్నా దానిని ప్రయోగించే వ్యవస్థ బలహీనంగా ఉంది. అణుబాంబు మన వైపుగా పైకి లేచిందంటే మన ఇంటర్‌సెప్టార్లు వెళ్లి వాళ్ల భూభాగంలోనే కూల్చే అవకాశం ఉంది. పాక్ ప్రభుత్వం ఇప్పుడు వాళ్ల భూభాగం నుంచే యుద్ధ విమానాల ద్వారా మన భూభాగంలోకి క్షిపణులు పంపవచ్చు. వాటిని మన ఇంటర్‌సెప్టార్లు పసిగట్టి క్షణాల్లో కూల్చేస్తాయి. భూతలం నుంచి మన వైపు మోర్టార్ గన్స్‌తో దాడి చేయవచ్చు. వాటిని ఎదుర్కొనే సామర్థ్యం మన వద్ద ఉంది.

- బొమ్మన సత్యనారాయణ, విశ్రాంత లెఫ్టినెంట్ కల్నల్

● సత్యనారాయణ 1988లో ఆర్మీలో చేరి 2021లో అసోంలో లెఫ్టినెంట్ కల్నల్ హోదాలో ఉద్యోగ విరమణ పొందారు. భూతలం నుంచి విమానాలపైకి ప్రయోగించే ఆయుధాల విభాగంలో ఆర్మీ ఎయిర్ డిఫెన్స్‌లో సుదీర్ఘ అనుభవం ఉంది. పాక్ బోర్డర్‌కి దగ్గరగా రాజస్థాన్‌లోని జైసల్మేర్, బార్మేర్, రాయ్‌ఘడ్ వంటి చోట్ల విధులు నిర్వర్తించారు. రాజమండ్రిలో నివాసం.

- ఆంధ్రజ్యోతి/ రాజమహేంద్రవరం, కాకినాడ



స్టెల్లా నౌకలో పట్టుబడ్డ రేషన్ బియ్యం (ఫైల్)

సిట్ రైట్!

- రేషన్ బియ్యం స్మగ్లింగ్‌పై మళ్లీ కొత్త సిట్
- ఐపీఎస్ అధికారి ఆకే రవికృష్ణ నేతృత్వంలో కొత్త బృందం
- ఎట్టకేలకు ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వం
- పాత సిట్ నియమించి ఐదు నెలలు దాటినా అతీగతీలేని దర్యాప్తు
- రేషన్ మాఫియా అంతుతేల్చడంలో తీవ్ర జాప్యంతో విమర్శలు
- ఎట్టకేలకు సిట్‌ను పునర్వ్యవస్థీకరించడంతో అక్రమార్కుల్లో వణుకు
- గతేడాది నవంబరులో స్టెల్లా షిప్‌లో పట్టుబడ్డ రేషన్ బియ్యం

కాకినాడ కేంద్రంగా కొనసాగిన వందల కోట్ల రేషన్ బియ్యం మాఫియాకు మళ్లీ ముచ్చెమటలు మొదలయ్యాయి. అక్రమార్కుల అంతు తేల్చేందుకు ప్రభుత్వం నియమించిన సిట్ ఇంతకాలం అసలే మాత్రం దర్యాప్తు మొదలుపెట్టకపోవడంతో వీరంతా ఊపిరి పీల్చుకున్నారు. మళ్లీ ఇప్పుడు సిట్‌ను పునర్వ్యవస్థీకరించి కొత్త అధిపతిని నియమించడంతో వీరిలో వణుకు మొదలైంది.

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

పేదలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అక్రమార్కులు ఐదేళ్లలో భారీగా విదేశాలకు తరలించేశారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా రహస్య నెట్‌వర్క్ ఏర్పాటుచేసి రేషన్ బియ్యం పేదలకు ఇలా అందగానే.. అలా కిలోకు రూ.10 చెల్లించి లక్షల టన్నులు కాకినాడకు తరలించడమే పనిగా పెట్టుకున్నారు. ప్రధానంగా వైసీపీ అధికారంలో ఉన్న అయిదేళ్లలో కాకినాడ సిటీ వైసీపీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి కుటుంబం, ఆయన అనుచరులు బియ్యాన్ని కనివినీ ఎరుగని రీతిలో బొక్కేశారు. ప్రభుత్వం వందల కోట్లు సబ్సిడీ చెల్లించి పేదలకు ఇచ్చే బియ్యాన్ని సదరు నేత, ఆయన మనుషులు కారుచౌకగా కొట్టేసి దాన్ని సార్టెక్స్ యంత్రాల్లో పాలిష్‌చేసి ఆకర్షణీయ ప్యాకింగ్‌ల్లో ఉంచి నౌకల ద్వారా ఆఫ్రికా దేశాలకు అమ్మేసుకుని వేలకోట్లు గడించారు. చెప్పాలంటే వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2019-2020లో కాకినాడ యాంకరేజ్ పోర్టు నుంచి 19 లక్షల మెట్రిక్ టన్నులు, 2020-21లో 27లక్షల మెట్రిక్ టన్నులు, 2021-22లో 29లక్షల మెట్రిక్ టన్నులు, 2022-23లో 38లక్షల మెట్రిక్ టన్నులు, 2023-24లో 24లక్షల మెట్రిక్ టన్నులు తరలిపోయింది. ఇందులో రేషన్ బియ్యం సగానికిపైనే. అటు వైసీపీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి, ఆయన ప్రధాన అనుచరుడు వినోద్‌అగర్వాల్‌కు చెందిన రెండు కంపెనీలు వైసీపీ ఐదేళ్లపాలనలో రూ.4,995 కోట్ల విలువైన 13.41లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం విదేశాలకు విక్రయించాయి. అయితే గతేడాది నవంబరు ఆఖరులో కాకినాడ నుంచి పశ్చిమ ఆఫ్రికా దేశానికి స్టెల్లా నౌకలో రహస్యంగా ఎగుమతికి సిద్ధం చేసిన రేషన్ బియ్యం పట్టుబడ్డంతో స్మగ్లింగ్ వ్యవహారం అధికారికంగా బయటకు వచ్చింది. దీనిపై డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సైతం కాకినాడకు వచ్చి స్వయంగా షిప్ వద్దకు వెళ్లారు. ఆ తర్వాత రేషన్ ఆనవాళ్ల కోసం వెదికితే కాకినాడ, చుట్టుపక్క ప్రాంతాల్లో అనేక గోదాముల్లో ఎగుమతికి సిద్ధంగా ఉన్న రేషన్ బియ్యం పట్టుబడింది. ఈక్రమంలో రేషన్ బియ్యం స్మగ్లింగ్‌పై రాష్ట్రప్రభుత్వం గతేడాది డిసెంబరులో ఉక్కుపాదం మోపింది. అక్రమార్కులను శిక్షించే విధంగా ప్రత్యేకంగా సిట్‌ను నియమించింది. రేషన్ బియ్యం కాకినాడకు నలుమూలల నుంచి ఎలా చేరుకుంటోంది? ఎవరు తరలిస్తున్నారు? ఎక్కడి నుంచి తరలిస్తున్నారు? అక్కడి నుంచి ఏయే గోదాముల నుంచి మిల్లులకు వెళ్లి పాలిష్ చేసుకుని ఏయే కంపెనీల ద్వారా నౌకల్లో విదేశాలకు తరలిపోనున్నాయనేదానిపై ఈ సిట్ బృందం దర్యాప్తు చేపడుతుందని పేర్కొంది. అలాగే దర్యాప్తులో భాగంగా నిందితులను తక్షణం అరెస్టు చేసే అధికారం సైతం కల్పిస్తూ ఆదేశాలు జారీచేసింది. అలాగే కాకినాడ, చుట్టుపక్కల మొత్తం అయిదు పోలీసుస్టేషన్ల పరిధిలో గతేడాది జూన్, జూలై నెలల్లో 13 రేషన్ బియ్యం స్మగ్లింగ్ కేసులు నమోదయ్యాయి. వీటన్నింటిపైనా కూలంకుషంగా దర్యాప్తు చేయాలని ఆదేశాల్లో ప్రభుత్వం పేర్కొంది. అయితే సిట్ బృందాన్ని నియమించిన నేపథ్యంలో అయిదు పోలీసుస్టేషన్ల పరిధిలోని 13 కేసులపై జిల్లా పోలీసులు సైతం లోతుగా విచారణ చేశారు. సిట్ దర్యాప్తునకు వస్తే తక్షణ నివేదిక ఇచ్చేలా వివరాలు సిద్ధం చేశారు. ప్రధానంగా కాకినాడ రూరల్ పోలీసుస్టేషన్ పరిధిలో జులై 11న రూ.26 కోట్లు. జూన్ 28న కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప స్టేషన్ పరిధిలో రూ.13.96 కోట్ల విలువైన రేషన్ బియ్యం పట్టుబడింది. ఇది లవన్ కంపెనీదిగా గుర్తించారు. కొటారి అమిత్ కుమార్ అనే వ్యాపారిని నిందితుడిగా తేల్చారు. అయితే ఇదే లవన్ కంపెనీ పశ్చిమ ఆఫ్రికాకు బియ్యం ఎగుమతి చేస్తుండగా బార్జిలో 1,060 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యంతో పట్టుబడింది. అదేరోజు కరప స్టేషన్ పరిధిలో రూ.15.31కోట్ల బియ్యం పట్టుబడింది. ఇది ద్వారంపూడి ప్రధాన అనుచరుడైన వినోద్ అగర్వాల్‌కు చెందిన సరళ ఫుడ్స్ కంపెనీ. ఇలా సిట్ దర్యాప్తు చేయనున్న ఈ 13 కేసులకు సంబంధించి మొత్తం రూ.84.87 కోట్ల విలువైన 22,947మెట్రిక్ టన్నుల బియ్యం పట్టుబడినట్టు పోలీసులు గుర్తించారు. ఇందులో ద్వారంపూడి అనుచరులే అధికంగా ఉండడంతో సదరు నేత ఏ స్థాయిలో రేషన్ మాఫియాను నడిపించారో అర్థం చేసుకోవచ్చు. అయితే క్షేత్రస్థాయిలో పక్కా ఆధారాలు భారీగా ఉండడంతో ఆయా కంపెనీలకు పోలీసులు నోటీసులు కూడా పంపించారు. అయితే సిట్ దర్యాప్తు ప్రారంభించడమే తరువాయి అనుకున్న తరుణంలో దాని అధిపతి వినీత్‌బ్రిజిలాల్ కాడెత్తేశారు. సిట్ ఛీఫ్ హోదాలో కనీసం ఒక్కసారి కూడా దీనిపై సమీక్ష చేయలేదు. దీంతో దర్యాప్తు నీరుగారిపోయింది. సదరు అధికారి ఉన్నట్టుండి ఈ బాధ్యతల నుంచి తప్పుకుని కేంద్ర సర్వీసులకు డిప్యూటేషన్‌పై వెళ్లిపోయారు. ఇలా ఐదునెలలపాటు విచారణ పక్కకుపోవడంతో రేషన్ స్మగ్లింగ్‌పై విచారణ ఉత్తుత్తే అనే విమర్శలు వ్యక్తమయ్యాయి.

మళ్లీ ఇంతకాలానికి కొరడా...

వాస్తవానికి తొలుత సిట్‌ను నియమించిన తర్వాత అందులో ఉన్న కొందరు సభ్యులు గత వైసీపీ ప్రభుత్వానికి అడ్డంగా కొమ్ముకాసినవారనే విమర్శలు వచ్చాయి. దీంతో వీరిని మార్చి ప్రభుత్వం డిసెంబరు 27న మరో కొత్త సిట్‌ను నియమించింది. అందులో కొందరు పోలీసులను తప్పించి కాకినాడ జిల్లా బీసీ కార్పొరేషన్ అధికారి శ్రీనివాస్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పౌరసరఫరాల సంస్థ డీఎం బాలసరస్వతిని నియమించారు. ఇక సిట్ దర్యాప్తు స్పీడ్ అందుకుంటుందని భావిస్తున్న తరుణంలో బ్రిజిలాల్ ధోరణితో అంతా మొదటికి వచ్చింది. ఇప్పుడు మళ్లీ రాష్ట్ర ప్రభుత్వం పాత సిట్‌ను పునర్వ్యవస్థీకరించింది. కొత్త బాస్‌గా ఐపీఎస్ అధికారి ఆకే రవికృష్ణను నియమిస్తూ ఆదేశాలిచ్చింది. సిట్ సభ్యులుగా సీఐడీ ఎస్పీ అయిన ఐపీఎస్ అధికారి బి.ఉమామహేశ్వర్, కాకినాడ బీసీ వెల్ఫేర్ ఈడీ ఏ.శ్రీనివాసరావు, కర్నూలు ఐసీడీఎస్ ఆర్జేడీ పి.రోహిణి, విజయనగరం డీఎస్‌వో కె.మధుసూదనరావు, కోనసీమ జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ ఎం.బాలసరస్వతిని నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఆదేశాలిచ్చింది.



సభలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి, హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు

సుందర నగరంగా రాజమహేంద్రి

- పక్కా ప్రణాళికతో ముందుకు : కలెక్టర్ ప్రశాంతి
- రిఫర్ ఫ్రంట్ అభివృద్ధి ఓ మైలురాయి : సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి
- రూ.8 కోట్లతో రివర్‌ఫ్రంట్ అప్పర్ ప్రామినెడ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- హాజరైన ఎమ్మెల్యే బత్తుల, ఎమ్మెల్సీ సోము

8

ఆపరేషన్ సిందూర్‌తో అప్రమత్తం... బోధనాసపత్రిలో నో లీవ్స్

రాజమహేంద్రవరం అర్బన్, మే 7(ఆంధ్రజ్యోతి): పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై ఆపరేషన్ సిందూర్ పేరుతో చేపట్టిన వైమానిక దాడుల నేపథ్యంలో వైద్య, ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. హెచ్ఎంఅండ్ఎఫ్‌డబ్ల్యు ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాలతో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ నుంచి కీలక ఆదేశాలు అందాయి. ఈమేరకు రాజమహేంద్రవరం ప్రభుత్వ బోధనాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీ సూర్యప్రభ అడ్వాన్స్ ప్రిపరేటరీ యాక్షన్‌ప్లాన్ పేరుతో అందరు హెచ్‌వోడీలు, ఫ్యాకల్టీ డాక్టర్లకు బుధవారం సాయంత్రం ఒక అర్జంట్ సర్క్యులర్ జారీ చేశారు. ప్రభుత్వ బోధనాసుపత్రిలో వైద్యసిబ్బంది అంతా పూర్తి హాజరుతో అన్ని వైద్యసేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులతో సహా హెల్త్ స్టాఫ్ ఎవ్వరికీ సెలవులు ఇవ్వడం కుదరదని సూపరింటెండెంట్ స్పష్టం చేశారు.

రానున్న వారం రోజులు వర్షాలు... అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

రాజమహేంద్రవరం, మే7(ఆంధ్రజ్యోతి): రానున్న వారం రోజులపాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పి.ప్రశాంతి పేర్కొన్నారు. ఈ మేరకు క్షేత్ర స్థాయి అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

జంతువుల పట్ల క్రూరత్వ నివారణ సమావేశం

రాజమహేంద్రవరం, మే7(ఆంధ్రజ్యోతి): జంతువుల పట్ల క్రూరత్వ నివారణ సంఘం సమావేశం బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారి టి.సీతారామమూర్తి మాట్లాడుతూ కనుమూరులో ఐదు ఎకరాల భూమిలో మెగా గోకుల నిర్మాణా నికి రూ.25 లక్షలతో ప్రతిపాదనలు పంపించామన్నారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ద్వారా గోకుల నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరయ్యాయన్నారు. పశుసంవర్థక శాఖ జిల్లా అధికారి టి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

యుద్ధ పరిస్థితులపై అవగాహన పెంచాలి



- ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు సీఎం ఆదేశాలు

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ప్రశాంతి

రాజమహేంద్రవరం సిటీ, మే7(ఆంధ్రజ్యోతి): యుద్ధ పరిస్థితుల సమయంలో తీవ్రత తగ్గించడం, నిర్వహణ విషయంలో ప్రజల్లో అవగాహన చైతన్యం కలిగించే కార్యక్రమాలు చేపట్టడంపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రశాంతి అన్నారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో సీఎం చంద్రబాబు నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ప్రశాంతి పాల్గొన్నారు. అనంతరం సమన్వయ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యుద్ధహెచ్చరికల నేపథ్యంలో పౌర రక్షణకు, మౌలిక సదుపాయాలను కల్పించే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. యుద్ధ పరిస్థితుల్లో సురక్షితంగా బయటపడడం కోసం షెల్టర్లు, బంకర్లలో తలదాచుకోవడం, దాడులు లేదా అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు ఆశ్రయం పొందేందుకు సురక్షితమైన ప్రదేశాలను అనుసరించేలా ప్రభుత్వ సూచనలు పాటించాలన్నారు. అధికారులు ఈ క్రమంలో అత్యవసర సేవలు స్పందించడానికి సిద్ధంగా ఉన్నామని నిర్ధారించుకోవడం ముఖ్యమన్నారు. సమాచార వ్యవస్థలో అలారింగ్ హెచ్చరికలు, నవీకరణలు, సూచనల కోసం నమ్మకమైన కమ్యూనికేషన్ వ్యవస్థలను ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. వివిధ కంపెనీలు, పరిశ్రమలు వంటి ప్రాంతాల్లో ఉన్న అలారింగ్, ఫైర్ అలారింగ్, ఇతర వ్యవస్థలు ప్రజలను స్వచ్ఛందంగా భద్రతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించేలా చూడాలని కోరారు. ఆ క్రమంలో ప్రజా అవగాహన, ప్రజా హెచ్చరికలు, భద్రతాకోసం చేపట్టవలసిన వాటిపై పౌరులకు తెలియజేయడం ముఖ్యమన్నారు. మౌలిక సదుపాయాల రక్షణ చర్యల్లో విద్యుత్ ప్లాంట్లు, ఆసుపత్రులు, ఆహారం నీటిశుద్ధి సౌకర్యాలు వంటి కీలకమైన మౌలిక సదుపాయాల రక్షణ చర్యలు తీసుకోవడం ఈ చర్యలను అమలు చేయడానికి, సంభావ్య దాడుల ప్రభావాన్ని తగ్గించడానికి పౌర రక్షణ సంస్థలు తరచుగా ప్రభుత్వం సంస్థలు, అత్యవసర సేవలు, సైన్యంతో కలిసి ప్రజలు పనిచేయాలని స్పష్టం చేశారు. పౌరసమాజాన్ని అప్రమత్తం చేయడంలో పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉండాలని సీఎం ఆదేశించడం జరిగిందన్నారు. ఫైర్, వైద్యఆరోగ్య, ఎన్ఎస్ఎస్, రెడ్‌క్రాస్, ఎన్డీఆర్ఎఫ్, విద్యుత్అధికారులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
వాక్ ఇన్ ఇంటర్వ్యూ
ఆంధ్రజ్యోతి దినపత్రిక
ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా డెస్క్‌లో పనిచేయడానికి
అనుభవం కలిగిన డెస్క్ జర్నలిస్టులు కావాలి
- డిగ్రీ పాసై ఉండాలి. వయస్సు 50 సంవత్సరాలలోపు ఉండాలి.
- తెలుగు భాషపై, వర్తమాన వ్యవహారాలపై మంచి పట్టు ఉండాలి.
- ఇంగ్లీషు అర్థం చేసుకోగలిగి ఉండాలి.
- ఏదైనా ప్రముఖ పత్రిక జిల్లా డెస్క్‌లో కనీసం ఏడేళ్లు పనిచేసిన అనుభవం ఉండాలి.
- క్వార్క్ ఎక్స్‌ప్రెస్‌లో పేజీ లేఅవుట్ చేయగలిగి ఉండడం అదనపు అర్హత.
- అనుభవం, అర్హతల ప్రాతిపదికన వేతనం ఉంటుంది.
మీ ఫొటో, పూర్తి బయోడేటా, గతానుభవం తాలూకు వివరాలతో హాజరుకండి
వాక్ ఇన్ ఇంటర్వ్యూ తేదీ: 09.05.2025
సమయం: ఉదయం 10.30 గంటలకు
వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్
9985411 242
చిరునామా:
ప్లాట్ నెం. 208/5ఎ,
దివాన్‌చెరువు టు వెలుగుబంద రోడ్, పాలచర్ల(వి),
రాజానగరం మండలం, రాజమహేంద్రవరం-533 102

నేటి నుండి డా॥ ప్రశాంత్ నేదునూరి DM critical care
సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ప్రారంభం
Hearty Welcome
SURAKSHA EMERGENCY HOSPITAL
Where Urgency Meets Expertise
సురక్ష ఎమర్జన్సీ హాస్పిటల్

46-18-24, Danavaipeta,
Rajamahendravaram-3
Ph 0883 2445505
అన్ని రకముల ఎమర్జన్సీ కేసులు
24 గం॥ చూడబడును.

Dr. Prasant Nedunuri
MBBS, M.D., D.M Critical Care Medicine
Consultant Intensivist

కొవ్వూరు

• కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ



పరికరాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి

కొవ్వూరు, మే 7 (ఆంధ్రజ్యోతి) : సమాజంలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు కనీస సౌకర్యాలు కల్పించడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో సమగ్రశిక్ష ద్వారా దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాలు పంపిణీ చేశారు. అలాగే 10వ తరగతిలో ఉత్తీర్ణులైన ఇద్దరు దివ్యాంగ విద్యార్థులను మెమొంటోలతో సత్కరించారు. నియోజకవర్గంలోని కొవ్వూరు, చాగల్లు, తాళ్లపూడి మండలాలకు చెందిన 29 మంది ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు రూ. 3.19 లక్షల విలువైన 42 ఉపకరణాలను అందజేయడం జరిగిందన్నారు. ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ, మద్దిపట్ల శివరామకృష్ణ, దాయన రామకృష్ణ, సూరపనేని చిన్ని, సూర్యదేవర రంజిత్, పిల్లలమర్రి మురళీకృష్ణ, మద్దిపట్ల సురేష్, జడ్పీటీసీ బొంతా వెంకటలక్ష్మి, వేమగిరి వెంకట్రావు, కేవీకే రంగారావు, మున్సిపల్ కమిషనర్ టి. నాగేంద్రకుమార్, తహశీల్దార్ ఎం. దుర్గాప్రసాద్, ఎంఈవోలు బి. స్వరూప్, కె. రామకిషోర్, సీహెచ్ బాలామణి, నెహ్రూ, శుభాకర్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తాం



నందిగూడెంలో రేషన్ షాపును తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అండ్ రెవెన్యూ అధికారులు

గోపాలపురం, మే 7 (ఆంధ్రజ్యోతి) : ప్రజా పంపిణీ వ్యవస్థలో అక్రమాలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని విజిలెన్స్ డీఎస్పీ బంగార్రాజు హెచ్చరించారు. నందిగూడెంలోని షాపు నెంబర్ 24లో మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టాక్‌బుక్‌ను పరిశీలించగా, 29 బస్తాల బియ్యం, ఏడు కేజీల పంచదారలో వ్యత్యాసం ఉన్నట్టు గమనించామన్నారు. సంబంధిత డీలర్‌పై చర్య తీసుకోవాల్సిందిగా సివిల్ సప్లై డీటీ దివాకర్‌కు సూచించినట్టు తెలిపారు. వీరిపై 6ఏ కేసు నమోదు చేసినట్టు బుధవారం తెలిపారు. ఏజీ లక్ష్మీనారాయణ, పీసీసీలు లోవరాజు, వీరబాబు ఉన్నారు.

మంత్రికి ఉద్యోగ సంఘాల నేతల వినతి



మంత్రి డోలాకు వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు

కొవ్వూరు, మే 7 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగుల ప్రమోషన్లలో ఏబీసీ రిజర్వేషన్ అమలుకు జీవో విడుదల చేయాలని మాదిగ ఉద్యోగ సంఘాల నాయకులు గ్రీవెన్స్‌లో మంత్రులకు వినతిపత్రాలు అందజేశారు. బుధవారం మంగళగిరి టీడీపీ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్‌లో ఉద్యోగ సంఘాల నాయకులు సుప్రీంకోర్టు తీర్పు మేరకు షెడ్యూల్ కులాల రిజర్వేషన్లలో కేటగిరీల వారీగా ఏబీసీ అమలుకు ఆర్డినెన్స్ తీసుకువచ్చిన ప్రభుత్వశాఖల వారీగా ప్రమోషన్లలో కూడా అమలు చేసే విధంగా జీవో తీసుకురావాలని కోరుతూ మంత్రులు అచ్చె న్నాయుడు, డోలా శ్రీబాలా వీరాంజనేయలు, లిడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యాలరావు, పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, మాదిగ కార్పొరేషన్ ఛైర్మన్ ఉండవల్లి శ్రీదేవికు వినతిపత్రం అందజేశారు. అలాగే చీఫ్ సెక్రటరీ పేషీ, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పేషీలో కూడా వినతిపత్రాలు అందజేశామన్నారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు దున్నా దుర్గారావు, కొడమంచిలి సత్యనారాయణ, బొల్లిపో మధు, శేఖర్, ముప్పిడి ప్రకాష్ పాల్గొన్నారు.

దేవరపల్లిలో అన్నసమారధన

దేవరపల్లి, మే 7 (ఆంధ్రజ్యోతి): దేవరపల్లిలో గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాల్లో భాగంగా బుధవారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. మండల టీడీపీ అధ్యక్షుడు ఆండ్రూ అనిల్, టీడీపీ నాయకులు గన్నమని హరికృష్ణ, సుంకర దుర్గారావు, గద్దే సుబ్రహ్మణ్యం, పెనుమత్స సుబ్బరాజు, ఉప్పులూరి రాంబాబు, బళ్లా సూర్యచక్రం పాల్గొన్నారు.

కురిసింది వాన..

● కొవ్వూరు పట్టణంలో అకాల వర్షం .. ఆందోళనలో అన్నదాతలు



కొవ్వూరు పట్టణంలో వర్షం కురుస్తున్న దృశ్యం

కొవ్వూరు, మే 7 (ఆంధ్రజ్యోతి) : కొవ్వూరు పట్టణంలో బుధవారం అకాలవర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండలు తారెత్తించగా, మధ్యాహ్నం 2-40 నిమిషాల ప్రాంతంలో ఆకాశం ఒక్కసారి మేఘావృత్తమైంది. దీంతో వాతావరణం చల్లబడింది. గత కొన్ని రోజులుగా ఎండలు రికార్డుస్థాయిలో నమోదు అవుతున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు ఉపశమనం పొందారు. ఎడతెరిపి లేకుండా కురవడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. లాంచీ లరేవు నుంచి రోడ్డు కం రైలు బ్రిడ్జి వరకు డివైడర్‌పై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు అసౌకర్యానికి గురయ్యారు. అలాగే ఫైర్‌స్టేషన్ సెంటర్, పోలీస్‌స్టేషన్, కోర్టుకు వెళ్లే ప్రాంతాల్లోని ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని రోడ్లపై ఆరబోయగా, అవి తడిసిపోవడంతో నష్టం వాటిల్లుతుందని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

భారీ వర్షానికి రైతుల ఇబ్బందులు

ఉండ్రాజవరం, మే 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి పల్లపు ప్రాంతాలు నీటమునిగాయి. వరి కోసిన రైతులు ఇబ్బందులు పడ్డారు. ధాన్యాన్ని రోడ్లు, కల్లాల్లో ఆరబెట్టడంతో ఒక్కసారిగా వచ్చిన భారీ వర్షానికి ఒబ్బిడి చేసుకోవడానికి నానా ఇబ్బందులు పడ్డారు. ఈదురు గాలులతో కూడిన భారీవర్షం రావడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అనంతరం విద్యుత్‌ను లైన్లకు మరమ్మతులు చేసి విద్యుత్‌ను పునరుద్ధరించారు. చివటంలో సాధు అమ్మవారి గుడి వీధి పక్క పల్లపు ప్రాంతం కావడంతో రోడ్డుపై నీరు నిలిచిపోయింది. అనంతరం నీరు వెళ్లే విధంగా పంచాయతీ సిబ్బంది చర్యలు తీసుకున్నారు.

విప్లవ వీరుడు .. అల్లూరి

● వాడవాడలా ఘనంగా 101వ వర్ధంతి వేడుకలు



కొవ్వూరు పట్టణంలో అల్లూరి విగ్రహానికి నివాళి అర్పిస్తున్న కార్మికులు, తదితరులు

కొవ్వూరు, మే 7 (ఆంధ్రజ్యోతి): బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు జువ్వల రాంబాబు కొనియాడారు. బుధవారం అల్లూరి వర్ధంతి కార్యక్రమాన్ని కొవ్వూరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మెయిన్‌రోడ్‌లోని ఆర్ అండ్ బీ కార్యాలయం వద్ద ఉన్న అల్లూరి విగ్రహానికి సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం. సుందరబాబు ఆధ్వర్యంలో ప్రజాసంఘాల నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో దగ్గు అశోక్, కనకారావు, డి. రాధాకృష్ణ, ఎం. వీరబాబు, పాలచర్ల జగన్నాథం, ఈశ్వరరావు, బాపిరాజు, ఎం. జ్యోతిబసు, తదితరులు పాల్గొన్నారు. అలాగే అల్లూరి బాపీనీడు పెండ్యాల రంగారావు డిగ్రీ కలాశాలలో అల్లూరి వర్ధంతి, రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రామ్మోహన్ అల్లూరి, రవీంద్రనాథ్ ఠాగూర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై. రమేష్, సీహెచ్ దయాకర్, పీఎస్ ప్రవీణ్, బాలాజీ, ఎం. రెహమాన్, ఎం. దళినాయుడు, కె. సూర్యనారాయణ, కె. ప్రసన్న , తదితరులు పాల్గొన్నారు.

నిడదవోలు: స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరి సీతారామారాజు తెల్లదొరల గుండెల్లో రైళ్లు పరిగెత్తించి మన్యం వీరుడిగా అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమ్మిన వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం నిడదవోలు పట్టణంలోని గాంధీనగర్‌లో ఉన్న అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగా రమేష్ మాటాడారు. కార్యక్రమంలో డాక్టర్ బూరుగుపల్లి అప్పారావు, దండు ప్రసాద్ రాజు, పి.సత్యనారాయణ రాజు, పొన్నా కృష్ణబాబు, సూర్యకాంతం, తదితరులు పాల్గొన్నారు.

గోపాలపురం: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతిని దొండపూడిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడు మేడిశెట్టి అప్పారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా నాయకుడు పోరండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ భారతమాత విముక్తికి సాయుధ పోరాటంలో క్రియాశీలకంగా పని చేసిన విప్లవజ్యోతి అల్లూరి అని కొనియాడారు. కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కురసం లత, ప్రగతిశీల యువజన సంఘం నాయకులు జంగాల సుబ్బారావు, అఖిల భారత రైతుకూలి సంఘం నాయకులు జంగాల దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.



నిడదవోలు గాంధీనగర్‌లో అల్లూరి విగ్రహానికి నివాళి అర్పిస్తున్న కూటమి నాయకులు



దొండపూడిలో అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పిస్తున్న దృశ్యం

ఎస్సీ వర్గీకరణ జీవో పదోన్నతుల్లోనూ అమలుచేయాలి

చాగల్లు, మే 7 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను పదోన్నతుల్లోనూ అమలయ్యే విధంగా తక్షణ జీవో విడుదల చేయాలని ఏపీ జేఏసీ జోనల్ ఛైర్మన్ జొన్నకూటి వరప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం అమరావతిలో సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాజనేయులుని కలిసి ఉద్యోగ సంఘ నేతలు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు కొడమంచిలి సత్యనారాయణ, దున్న దుర్గారావు, బొల్లిపో మధుశేఖర్, ముప్పిడి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

మహిళకు ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందిస్తున్న మానవత సేవా సంస్థ సభ్యులు

తాళ్లపూడి, మే 7 (ఆంధ్రజ్యోతి): అన్నదేవరపేటలో ఓ ఇంటిపై పిడుగుపడి గాయాలపాలైన బొర్రా వీరలక్ష్మి అనే మహిళకు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వైద్యం కోసం రూ. 7000 అందించినట్టు ఆ సంస్థ అధ్యక్షుడు అంకెం సురేష్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో సనపల రాజశేఖర్, అప్పన హనుమంతరావు, సీహెచ్ ఆంజనేయులు, ఇంజరపు అబ్బులు, వెలుగు బంటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉండ్రాజవరం, దమ్మెన్నులో ఆధార్ ప్రత్యేక క్యాంపులు

ఉండ్రాజవరం, మే 7 (ఆంధ్రజ్యోతి): ప్రత్యేక ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో వీఎస్ రామారావు బుధవారం తెలిపారు. ముఖ్యంగా ఐదు సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన పిల్లలకు బయోమెట్రిక్ అప్డేడ్‌కు ఈ క్యాంపులను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. 8వ తేదీన ఉండ్రాజవరం, దమ్మెన్ను, 12, 13 తేదీల్లో సత్యవాడ, తాడిపర్రు, 14,15 తేదీల్లో పాలంగి, సూర్యారావుపాలెం గ్రామాల సచివాలయాల్లో ఆధార్ ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో తెలిపారు.

రేపు నిడదవోలులో మెగా జాబ్ మేళా

రాజమహేంద్రవరం, మే 7 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా మండల, నియోజకవర్గ స్థాయిలో మెగా, మినీ ఉద్యోగ మేళాలు నిర్వహిస్తున్నట్టు జేసీ చిన్న రాముడు ఒక ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగా ఈ నెల 9న వికాస ఆధ్వర్యంలో నిడదవోలులోని ఎస్వీడీ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలో మెగా ఉద్యోగ మేళా జరుగుతుందన్నారు.

ఘనంగా వాసవీ మాత జయంతి



వాసవీమాతకు పూజలు చేస్తున్న ఆర్యవైశ్య సంఘ సభ్యులు

కొవ్వూరు, మే 7 (ఆంధ్రజ్యోతి) : శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరిదేవి జయంతి మహోత్సవాన్ని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సమీపంలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మట్టే ప్రసాద్ ఆధ్వర్యంలో వాసవీమాతకు సహస్ర నామ కుంకుమార్చన, క్షీరాభిషేకం, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. కక్కిరాల శ్రీనివాసరావు, అన్నపూర్ణ దంపతులచే గులాబిలతో అర్చనలు, అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో కొల్లేపర శ్రీనివాసరావు, మన్యం గుప్తా, గ్రంధి ప్రవీణ్, సత్యవరపు గురునాథ్, కక్కిరాల సోమయ్య, వలివేటి ప్రసాద్, మద్దుల సత్యనారాయణ, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

తాళ్లపూడి : శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మ వారి జయంత్యుత్సవం సం దర్భంగా బుధవారం వాసవీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమ్మవారిని పల్లకీలో ఊరేగిస్తూ గ్రామోత్సవం నిర్వహిం చారు. అనంతరం ఏర్పాటు చేసిన కుంకుమ పూజలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అర్చకులు జంధ్యాల గంగాధర శర్మ, అశ్వనీదత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు గావించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ గౌరవ ఛైర్మన్ సింహాద్రి జనార్దన్, తాళ్లపూడి సంఘ అధ్యక్షుడు యండపల్లి శేఖర్, గోకవరపు మాణిక్యం, కొల్లేపర చిన్నా, కంకిపాటి వినయ్, యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

దేవరపల్లి: దేవరపల్లిలో వాసవీమాత దినోత్సవం సందర్భంగా ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో బుధవారం వాసవీమాతకు వెండిచీరతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఉన్న అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, సహస్ర కుంకుమర్చాన, చామంతిపువ్వులతో అష్టోత్తరపూజ, కన్యాకపూజ, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఉండ్రాజవరం: మండలంలో పలు గ్రామాల్లో వాసవికన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో ఆర్యవైశ్య సేవా సంఘాల ఆధ్వ ర్యంలో వాసవీ మాతను పురవీధుల్లో ఊరేగించారు. తొలుత ప్రత్యేకపూజలు చేశారు. ఉండ్రాజవరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఆర్యవైశ్య సత్రంలో పూజలు చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



ఉండ్రాజవరంలో ...



తాళ్లపూడిలో...



దేవరపల్లిలో..

ఘనంగా వెంకన్న వార్షిక బ్రహ్మోత్సవాలు



దేవరపల్లిలో రథోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

దేవరపల్లి, మే 7 (ఆంధ్రజ్యోతి): దేవరపల్లిలో శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి తృతీయ వార్షికోత్సవం, బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం ప్రత్యేక అభిషేకాలు, హోమాలు, నిర్వహించారు. ఉదయం విశ్వక్‌సేన ఆరాధన, కుంభారాధన, నిత్యహోమం, శ్రీవారి రథోత్సవం, నివేదన, మంగళ శాసనం నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి శ్రీనివాస కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణానికి పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్వామివారికి పట్టువస్త్రాలు, పలురకాల పండ్లు, స్వీట్లు తీసుకొచ్చారు. ముందుగా గ్రామంలోని అన్ని దేవాలయాల వద్దకు ఊరేగింపుగా వెళ్లి వెంకటేశ్వరస్వామి ఆలయానికి తీసుకొచ్చారు. అధిక మంది భక్తులు ఈ కల్యాణాన్ని తిలకించారు. వెంకటేశ్వరస్వామి రథోత్సవం మాడ వీధుల్లో కోలాటం, భజనలు, మేళతాళాలతో నిర్వహించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ అంబటి శ్రీనివాసరావు, స్థానికులు తీగల బలరామయ్య, గుడ్ల వెంకటేశ్వరరావు, యాగంటి వెంకటేశ్వరరావు, పద్మశాలి సంక్షేమ సంఘ నేతలు కల్లూరి హనుమంతరావు, మామిడి రమణ, ఈశ్వరరావు, వానపల్లి సత్యనారాయణ, గోపి, తదితరులు పాల్గొన్నారు.

ఆళ్ల నాగభూషణం మృతికి సంతాపం

చాగల్లు, మే 7 (ఆంధ్రజ్యోతి): ఆళ్ల రామారావు ద్వితీయ కుమారుడు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఆళ్ల వీర వెంకట సత్యనారాయణ సోదరుడు నాగభూషణం (52) ఇటీవల గుండెపోటుతో మరణించాడు. దీనిలో భాగంగా ఆ కుటుంబ సభ్యులను ఆంధ్రా సుగర్స్ జేఎండీ, టీడీపీ సీనియర్ నేత పెండ్యాల అచ్యుతరామయ్య (అచ్చిబాబు) బుధవారం వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి చిత్రప టానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఏఎంసీ ఛైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ చౌదరి, టీడీపీ నాయకులు కరుటూరి సతీష్, కేతా సాహెబ్, కొవ్వూరు టీడీపీ నాయకులు సూరపనేని చిన్ని, సూర్యదేవర రంజిత్, సహా పలువురు మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించారు. ముందుగా మాజీ ఏఎంసీ ఛైర్మన్ ఆళ్ల హరిబాబును ఆయన గృహంలో అచ్చిబాబు కలిసి పరామర్శించి ఆరోగ్యం గురించి ఆరా తీశారు. ఈయనతోపాటు తదితరులు ఉన్నారు.

పీజీఆర్ఎస్ అర్జీలకు పరిష్కారం

తాళ్లపూడి, మే 7 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు పదేపదే వస్తున్న అర్జీలు, పరిష్కారం కాని దరఖాస్తులను గుర్తించి తక్షణమే పరిష్కరించే విధంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చర్యలు చేపట్టారు. బుధవారం తిరగుడుమెట్టకి చెందిన రెబ్బాప్రగడ సాయికృష్ణ ఎదుర్కొంటున్న సమ స్యను పరిష్కరించినట్టు ఇన్‌చార్జి తహశీల్దార్ మోహనభారతి తెలిపారు. సాయికృష్ణకు చెం దిన పొలం ప్రభుత్వ భూమిగా నమోదు కాగా, ఆ ఫిర్యాదు జిల్లా కలెక్టరు పరిధిలో పరిష్కార దశలో ఉందని తెలిపారు.

సమస్యలు గుర్తించి పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే



అయ్యవరంలో బాధిత కుటుంబానికి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి

నల్లజర్ల, మే 8 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు పేర్కొన్నారు. మండలంలో మొత్తం 24 గ్రామ పంచాయతీలు ఉండగా, బుధవారం 12 పంచాయతీల్లో ఆయన పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టీడీపీ మండలాధ్యక్షుడు తాతిన సత్యనారాయణ, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ షేక్‌మీరా, ఏఎంసీ ఛైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు, టీడీపీ జిల్లా నాయకుడు కూచిపూడి ఉదయభాస్కరరావు, చీపురుగూడెం పార్టీ అధ్యక్షుడు చెల్లు పెద్దరామన్న, సీనియర్ నాయకులు కూసంపూడి వెంకటేశ్వరరావు, చెల్లు సుబ్రహ్మణ్యం, బేతిన సత్యనారాయణ, జనసేన జిల్లా నాయ కులు అచ్యుత సత్యనారాయణ, శివరామ కృష్ణ, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

సుందర నగరంగా రాజమహేంద్రి

» పక్కా ప్రణాళికతో ముందుకు : కలెక్టర్ ప్రశాంతి » రివర్ ఫ్రంట్ అభివృద్ధి ఓ మైలురాయి : ఎమ్మెల్యే ఆదిరెడ్డి » హాజరైన ఎమ్మెల్యే బత్తుల, ఎమ్మెల్సీ సోము



గోదావరి గట్టుపై రివర్ ఫ్రంట్ వ్యూ పనులకు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

రాజమహేంద్రవరం, మే 7(ఆంధ్రజ్యోతి) : గోదావరి నదీ తీరాన ఉన్న రాజమహేంద్రవరం నగరాన్ని సుందరంగా, ఆహ్లాదంగా తీర్చిదిద్దడానికి పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతున్నామని తూర్పుగోదావరిజిల్లా కలెక్టర్ ప్రశాంతి అన్నారు. పుష్కర సమయంలో ప్రతిరోజూ 10 లక్షలమంది ఈ ప్రాంతానికి వస్తారని అంచనా వేస్తున్నామని ఆమె చెప్పారు. కలెక్టర్ ప్రశాంతి, సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రూ.8 కోట్లతో చేయనున్న రివర్ ఫ్రంట్ అప్పర్ ప్రామినెడ్ అభివృద్ధి పనులకు గోదావరి గట్టున ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బుధవారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకట రమణచౌదరి, రాజమహేంద్రవరం మునిసిపల్ కమిషనర్ కేతన్‌గార్గ్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు తదితరులు పాల్గొని తొలుతగా శిలాఫలకాన్ని ఆవిష్కరించి, గ్యాలరీలోని నమూనా ఫొటోలను తిలకించారు. ప్రజా ప్రతినిధులు చల్లా శంకర్రావు, గన్నికృష్ణ పాల్గొన్నారు.

RAJAMAHENDRAVARAM URBAN DEVELOPMENT AUTHORITY (RUDA)

(1st Floor, Old Council Hall, RMC Compound, Rajamahendravaram – 533101)

NOTICE

(INVITATION TO FILE EXPRESSION OF INTEREST)

INVITATION IS HEREBY EXTENDED FOR EXPRESSION OF INTEREST (EOI) TO FARMERS/ PATTADARS/ LAND OWNERS OF PRIVATE LANDS TO VOLUNTARILY PARTICIPATE IN LAND POOLING SCHEMES OF RUDA TO ENSURE PLANNED DEVELOPMENT OF THE RAJAMAHENDRAVARAM URBAN DEVELOPMENT AUTHORITY.

The private land owners/ pattadars/ farmers of lands located in the jurisdiction of RUDA are requested to come forward and apply to the Vice-Chairperson, RUDA either individually or in groups with clear details of extent of land, survey numbers and location, suitable for the development of Residential layouts / Health Hubs / Tourism projects. On receipt of such applications, RUDA would examine the same for feasibility/viability for taking up projects under the Land Pooling Scheme. The lands should have clear title and be free from encumbrance in any form.

For updates, please visit the portal https://ruda.ap.gov.in/ or contact the chief Planning Officer, O/o RUDA , Rajamahendravaram.

Sd/- Vice-Chairperson,
RUDA, Rajamahendravaram